# తెలంగాణ కెరటం

TELANGANA KERATAM

తెలుగు దిన పత్రిక

TELUGU DAILY

కామారెడ్డి | శుక్రవారం, | పేజీలు : 8
సంపుటి : 2 సంచిక : 214 | మే 31, 2024 | వెల : రూ.3/-

PUBLISHED FROM HYDERABAD, NALGONDA, KARIMNAGAR, WARANGAL, KHAMMAM, VIJAYAWADA, VISHAKHAPATNAM, TIRUPATI


## బిజెపి కనీసం 140 సీట్లు కూడా గెలవడం కష్టమే

- అఖిలేశ్ యాదవ్



మహారాజ్ గంజ్ (యూపి): ప్రస్తుత లోక్ సభ ఎన్నికల్లో బిజెపి కనీసం 140 సీట్లు గెలవడం కూడా కష్టమేనని సమాజ్ వాదీ పార్టీ అధ్యక్షుడు అఖిలేశ్ యాదవ్ గురువారం అన్నారు. 'అబ్ కీ బార్ 400 పార్' అనే ఎన్డిఏ నినాదాన్ని ఆయన ఎద్దేవ చేశారు. ప్రజలు చాలా ఆగ్రహంతో ఉన్నారు, కనుక బిజెపికి 140 సీట్లు రావడం కూడా కష్టమేనన్నారు.
బిజెపి రైతుల రుణాలు మాఫీ చేయకుండా, పారిశ్రామికవేత్తలకు రుణాలు ఇస్తోందని అన్నారు.
ఇండియా బ్లాక్ ప్రభుత్వం ఏర్పడితే రైతుల రుణ మాఫీ జరుగుతుందని అఖిలేశ్ యాదవ్ తెలిపారు.
మహారాజ్ గంజ్ లో కాంగ్రెస్ అభ్యర్థి విరేంద్ర చౌదరి తరపున సంయుక్త ఎన్నికల ర్యాలీలో ప్రసంగిస్తూ ఆయన ఈ వివరాలు తెలిపారు.
'ఇండియా బ్లాక్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఉద్యోగాలు ఇస్తాము, సైనిక దళాలలో అగ్నివీర్ పథకాన్ని రద్దు చేస్తాము' అన్నారు.
మహారాజ్ గంజ్ పోలింగ్ జూన్ 1న జరుగనున్నది.

### రాజముద్ర, తెలంగాణ తల్లి విగ్రహం మార్పులపై...

## అసెంబ్లీలో చర్చిస్తాం



హైదరాబాద్: మరోవైపు రాష్ట్రంలో లోగో లొల్లి ప్రారంభమైంది. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ లోగో మార్పు వ్యవహారానికి రాజకీయ రంగు పులుముకుంది. అది రాష్ట్ర ప్రభుత్వం వర్సెస్ బీఆర్ఎస్ గా మారింది. కాకతీయ కళాతోరణం, చార్మినార్ ను లోగో నుంచి తొలగించాలని సర్కారు భావిస్తోందని బీఆర్ ఎస్ ఆరోపించింది. ఈ నేపథ్యంలో సచివాలయంలో గురువారం సాయంత్రం ఏర్పాటు చేసిన సమావేశంలో రేవంత్ మాట్లాడుతూ, . రాష్ట్ర ప్రభుత్వం అధికారిక చిహ్నం, తెలంగాణ తల్లి విగ్రహాన్ని మార్చాలని నిర్ణయం జరిగిందని చెప్పారు. ఇప్పటికే రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల కళాకారుల నుంచి దాదాపు 500 నమూనాలు తమకు అందినట్లు వెల్లడించారు. ఇంకా నమూనాలన్నీ చర్చల దశలోనే ఉన్నాయని, చిహ్నానికి సంబంధించిన తుది రూపమేదీ ఇంకా ఖరారు కాలేదని చెప్పారు. తెలంగాణ తల్లి విగ్రహానికి సంబంధించి కూడా తుది నిర్ణయమేది జరగలేదని, కళాకారులు వివిధ నమూనాలు తయారు చేస్తున్నట్లు చెప్పారు. కొత్త చిహ్నం, తెలంగాణ తల్లి విగ్రహాలకు సంబంధించి అపోహాలు, తప్పుడు ప్రచారాలకు తావు లేకుండా అసెంబ్లీలో చర్చించి నిర్ణయం తీసుకుంటామన్నారు. అందరికీ ఆమోదయోగ్యంగా ఉండేలా తెలంగాణ ప్రతిష్ఠను ఇనుమడించేలా, భావి తరాలకు స్ఫూర్తిదాయకంగా ఉండేలా తమ కార్యాచరణ ఉంటుందని చెప్పారు.

## ఫైనల్ కాలే...

## లోగో పరిశీలనలో ఉందన్న సీఎం రేవంత్




హైదరాబాద్: జయ జయహే తెలంగాణ గేయాన్ని తెలంగాణ రాష్ట్ర గీతంగా ప్రభుత్వం ఆమోదం తెలిపిందని సీఎం రేవంత్ రెడ్డి ప్రకటించారు. తెలంగాణ రాష్ట్రం ఆవిర్భవించి ఈ ఏడాది జూన్ 2వ తేదీ నాటికి పదేండ్లు పూర్తవుతున్న సందర్భంగా దశాబ్ది ముగింపు వేడుకలను ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నామని తెలిపారు. అదే వేడుకల్లో జయ జయహే తెలంగాణ గీతాన్ని జాతికి అంకితం చేస్తామని సీఎం చెప్పారు. రాష్ట్ర గీతంపై సచివాలయంలో గురువారం సాయంత్రం మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి, స్పీకర్ గడ్డం ప్రసాద్, మంత్రులు సీఎం రేవంత్ రెడ్డి సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి కవి అందెశ్రీ, మ్యూజిక్ డైరెక్టర్ కీరవాణి, కాంగ్రెస్ మిత్ర పక్ష నేతలు హాజరయ్యారు. ఈ సమావేశంలో తెలంగాణ రాష్ట్ర గీతంతో పాటు రాష్ట్ర ఆవిర్భావ దశాబ్ది ముగింపు వేడుకల నిర్వహణపై చర్చించారు. జయ జయహే తెలంగాణ గీతాన్ని రెండు వర్షన్లలో తయారు చేశారు. 2.30 నిమిషాల నిడివితో ఒక వర్షన్, 13.30 నిమిషాల నిడివితో పూర్తి వర్షన్ రూపొందించారు. ప్రభుత్వ కార్యక్రమాల్లో ఆలపించేందుకు వీలుగా పూర్తి గేయంలో ఉన్న మూడు చరణాలతో రెండున్నర నిమిషాల నిడివితో సంక్షిప్త గేయం ఉంటుందని సీఎం ప్రకటించారు. ఈ రెండింటినీ రాష్ట్ర గీతంగానే పరిగణిస్తామని చెప్పారు. కేబినెట్‌లో తీసుకున్న నిర్ణయం మేరకే రాష్ట్ర గీతాన్ని ఆమోదించామని.. అధికారిక చిహ్నం, తెలంగాణ తల్లి విగ్రహాన్ని మార్చాలని కూడా నిర్ణయించామని సీఎం చెప్పారు.

## సిగ్గుచేటు...

## చార్మినార్ గుర్తును తొలగిస్తారా: కేటీఆర్


హైదరాబాద్: హైదరాబాద్ అంటేనే చార్మినార్. కొన్ని శతాబ్ధాలుగా ఈ నగరానికి అదో ఐకాన్ సింబల్. ప్రపంచవ్యాప్తంగా హైదరాబాద్‌కు గుర్తింపు వచ్చింది చార్మినార్‌తోనే. మరి అలాంటి అద్భుత కట్టడాన్ని తెలంగాణ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత తన రాజముద్రలో ఓ చిహ్నంగా పెట్టుకున్నది. అయితే తాజాగా కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్ర చిహ్నం నుంచి చార్మినార్‌ను తొలగించే ప్రయత్నాలు చేపట్టింది. ఈ నేపథ్యంలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తన ఎక్స్ అకౌంట్ వేదికగా స్పందించారు. ఎవరైనా



హైదరాబాద్ గురించి ఆలోచిస్తే, వాళ్లు చార్మినార్ కట్టడం గురించి ఆలోచించకుండా ఉండలేరని, ఆ మహాద్భుత నిర్మాణానికి యునెస్కో ప్రపంచ వారసత్వ సంపద గుర్తింపునకు కావాల్సిన అర్హతలు ఉన్నాయని కేటీఆర్ అన్నారు. అలాంటి ఐకానిక్ చార్మినార్ గుర్తును.. రాష్ట్ర లోగో నుంచి తొలగించాలని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రయత్నిస్తోందని కేటీఆర్ విమర్శించారు. అనుచిత కారణాలు చూపుతూ.. లోగో నుంచి చార్మినార్ గుర్తును తీసివేయడం సిగ్గుచేటు అని ఆయన అన్నారు.

## సిక్కిం వద్ద చైనా దందా....

### అధునాతన యుద్ధ విమానాలు మోహరింపు




న్యూఢిల్లీ: భారత్ సరిహద్దులో యుద్ధ విమానాలను చైనా మోహరించింది. సిక్కిం సమీపంలో అధునాతన స్టెల్త్ ఫైటర్స్‌ను ఉంచింది. మే 27న సేకరించిన ఉపగ్రహ చిత్రాల ద్వారా ఈ విషయం బయపడింది. సిక్కింకు 150 కిలోమీటర్ల దూరంలో సైనిక, ప్రజల అవసరాల కోసం వినియోగించే ఎయిర్‌పోర్ట్‌ను చైనా నిర్మించింది. టిబెట్‌లోని రెండవ అతిపెద్ద నగరమైన షిగాట్సేలో 12,408 అడుగుల ఎత్తులో ఉన్న ఈ ఎయిర్‌పోర్ట్ ప్రపంచంలోని ఎత్తైన విమానాశ్రయాలలో ఒకటి. ఈ ఎయిర్‌పోర్ట్‌లో ఆరు అధునాతన జే-20 ఫైటర్ జెట్‌లను చైనా మోహరించింది. ఎయిర్‌బోర్న్ ఎర్లీ వార్నింగ్ అండ్ కంట్రోల్ ఎయిర్‌క్రాఫ్ట్ కేజే-500 కూడా ఇక్కడ ఉన్నట్లు ఉపగ్రహ చిత్రాలను విశ్లేషించే సంస్థ పేర్కొంది. కాగా, సిక్కిం సమీపంలో జే-20 యుద్ధ విమానాలను చైనా మోహరించడం గురించి ఇండియన్ ఎయిర్‌ఫోర్స్ (ఐఏఎఫ్)కు తెలుసని సంబంధిత వర్గాలు తెలిపాయి. దీనికి కౌంటర్‌గా పశ్చిమ బెంగాల్‌లోని హసిమారా ఎయిర్‌బేస్‌లో 16 రాఫెల్స్ యుద్ధ విమానాలతో రెండవ స్క్వాడ్రన్‌ను ఏర్పాటు చేసినట్లు వెల్లడించాయి.


## అనారోగ్యమైతే ప్రచారం ఎలా చేశారు?



న్యూఢిల్లీ : ఢిల్లీ లిక్కర్ కేసులో మనీలాండరింగ్ ఆరోపణలు ఎదుర్కొంటున్న ఢిల్లీ ముఖ్యమంత్రి కేజ్రీవాల్ గురువారం రెగ్యులర్ బెయిల్ కోసం ఢిల్లీ కోర్టును ఆశ్రయించారు. అలాగే వైద్య పరీక్షలు చేయించుకోవడానికి మధ్యంతర బెయిల్‌ను పొడిగించాలంటూ మరో పిటిషన్ వేశారు. వీటిపై జరిగిన వాదనల్లో భాగంగా, ఆయన అభ్యర్థనలను ఈడీ వ్యతిరేకించింది. ఎన్నికల వేళ విస్తృత ప్రచారం నిర్వహించకుండా ఆయన ఆరోగ్యమేమీ అడ్డంకిగా మారలేదని వెల్లడించింది. మనీలాండరింగ్ కేసులో మార్చి 21న కేజ్రీవాల్ అరెస్టయిన సంగతి తెలిసిందే. తన అరెస్టును సవాల్ చేస్తూ కేజ్రీవాల్ సుప్రీం కోర్టును ఆశ్రయించారు. దానిపై విచారణ ఆలస్యమవుతుండడంతో ఎన్నికల్లో ప్రచారం నిర్వహించుకునేందుకు మధ్యంతర బెయిల్ ఇవ్వాలని అభ్యర్థించారు. దీంతో సుప్రీం కోర్టు షరతులతో కూడిన మధ్యంతర బెయిల్ మంజూరు చేసింది.

### జమ్ము లోయలో బస్సు పడి

## 21 మంది మృతి



జమ్ము: జమ్ముకశ్మీర్ లో గురువారం మధ్యాహ్నం ఘోర ప్రమాదం జరిగింది. జమ్ముపూంచ్ రహదారిపై బస్సు అదుపు తప్పి లోయలో పడిపోవడంతో 21 మంది మృతి చెందారని, 40 మంది గాయపడ్డారని అధికారులు వెల్లడించారు. " ఉత్తరప్రదేశ్ లోని హత్రాన్ నుంచి ప్రయాణికులతో బయల్దేరిన బస్సు, జమ్ము లోని అఖ్నూర్ ప్రాంతంలో ప్రమాదానికి గురైంది. జమ్ముపూంచ్ రహదారిపై అదుపు తప్పి 150 అడుగుల లోతు లోయలో పడిపోయింది" అని వెల్లడించారు. ప్రస్తుతం సహాయక చర్యలు కొనసాగుతాయని చెప్పారు. గాయపడిన వారిని అఖ్నూర్ లోని ఆస్పత్రికి తరలించినట్టు చెప్పారు. ఈ ఘటనపై రాష్ట్రపతి ద్రౌపది ముర్ము తీవ్ర విచారం వ్యక్తం చేశారు. " ఈ ఘటన తీవ్రంగా బాధించింది. మృతుల కుటుంబాలకు నా ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నాను. గాయపడినవారు త్వరగా కోలుకోవాలని ప్రార్థిస్తున్నాను " అని సామాజిక మాధ్యమాల్లో పోస్ట్ పెట్టారు.

### కెసిఆర్‌కు సిఎం రేవంత్

## ప్రత్యేక ఆహ్వానం



హైదరాబాద్: తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దశాబ్ది ఉత్సవాలకు రావాలని మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ను ఆహ్వానించారు సీఎం రేవంత్ రెడ్డి. జూన్ 2న ఉదయం 10 గంటలకు పరేడ్ గ్రౌండ్స్ లో రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న తెలంగాణ ఆవిర్భావ దశాబ్ది ఉత్సవాల అధికారిక కార్యక్రమంలో పాల్గొనాల్సిందిగా కేసీఆర్ కు ప్రత్యేకంగా లేఖ రాశారు సీఎం రేవంత్ రెడ్డి. వ్యక్తిగత ఆహ్వాన లేఖ, ఆహ్వాన పత్రికను స్వయంగా కేసీఆర్ కు అందించాలని ప్రోటోకాల్ సలహాదారు వేణుగోపాల్, డైరెక్టర్ అరవింద్ సింగ్ కు సూచించారు సీఎం రేవంత్ రెడ్డి. లేఖను స్వయంగా కేసీఆర్ కు అందించాలని వేణుగోపాల్, అరవింద్ సింగ్ లకు బాధ్యతలు అప్పగించారు. కేసీఆర్ ను స్వయంగా కలిసి ప్రభుత్వ కార్యక్రమంలో పాల్గొనాలని ఆహ్వాన పత్రిక అందించేందుకు కేసీఆర్ సిబ్బందితో వారు చర్చలు జరిపారు. కేసీఆర్ గజ్వేల్ ఫామ్ హౌస్ లో ఉన్నారని సిబ్బంది తెలపడంతో అక్కడికి వెళ్లి స్వయంగా ఆహ్వాన పత్రిక, లేఖను అందించేందుకు ప్రయత్నిస్తున్నారు హర్కర వేణుగోపాల్, డైరెక్టర్ అరవింద్ సింగ్. తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ వేడుకలను ఘనంగా నిర్వహించేందుకు రేవంత్ సర్కార్ భారీ ఏర్పాట్లు చేసింది. ఇక జూన్ 2న కాంగ్రెస్ అధినేత్రి సోనియా గాంధీ తెలంగాణకు రానున్నారు. జూన్ 2న ఉదయం 9 గంటలకు ఆమె హైదరాబాద్ చేరుకుంటారు.

## సంపాదకీయం

శుక్రవారం, మే 31, 2024

# చిత్రసీమలో దాసరిది ఒరవడి...!

తెలుగు సినిమా రంగంలో ఆయన ఒక ట్రెండ్ సెట్టర్. చిత్ర నిర్మాణంలో ఏ విభాగంలో నైనా ఆయనది ప్రత్యేక శైలి. అయన ప్రత్యేక గుర్తింపు పొందిన సినిమా దర్శకులు, విలక్షణ నటులు, గీత, సంభాషణ రచయిత, చిత్ర నిర్మాత. అత్యధిక చిత్రాల దర్శకునిగా తెలుగు, హిందీ భాషల్లో 151 సినిమాలకు దర్శకత్వం వహించడం ద్వారా 'లిమ్కా బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డు'ల్లోకి ఎక్కారు. గిన్నిస్ బుక్ లో స్థానం పొందారు. 53 సినిమాలు స్వయంగా నిర్మించారు. 250 పైగా చిత్రాలలో సంభాషణ రచయితగా లేదా గీత రచయితగా పని చేశారు. తెలుగు, తమిళం , కన్నడ భాషా చిత్రాలలో నటించి, నటనకుగాను ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ఉత్తమ నటునిగా బహుమతి కూడా పొందారు. అంతేకాదు రాజకీయ నాయకులు, కేంద్ర మంత్రిగా సుపరిచితులు. ఆయనే బహుముఖ ప్రజ్ఞాశాలి దాసరి నారాయణరావు. దాసరి నారాయణరావు ( మే 4, 1947 - మే 30, 2017) కళాశాలలో చదివే రోజులలో బీ.ఏ డిగ్రీతో ఉత్తీర్ణులు కావడంతో పాటు దాసరి అనేక నాటక పోటీలలో కూడా పాల్గొనేవారు. అనతి కాలంలోనే ప్రతిభ గల రంగ స్థల నటుడిగా, నాటక రచయితగా చిత్ర దర్శకుడిగా గుర్తింపు పొందారు. మోహన్ బాబు, ఆర్. నారాయణమూర్తి, కోడి రామకృష్ణ, రేలంగి నరసింహారావు, రవిరాజా పినిశెట్టి తదితర నటులు, దర్శకులు, ఎందరో సాంకేతిక నిపుణులను దాసరి తెలుగు చిత్ర పరిశ్రమకు పరిచయం చేశారు. సినీ రంగానికి పరిచయం చేసి ఎదిగేందుకు చేయూత అందించారు. ఒక సమయంలో ఆయన పేరిట తెలుగు నేలపై 18వందలకు పైగా దాసరి అభిమాన సంఘాలు ఉండేవంటే సామాన్యం కాదు. ఆదుర్తి సుబ్బారావు దగ్గర అసిస్టెంట్ డైరెక్టర్‌గా, శిష్యరికం చేసి సినిమా దర్శకత్వంలో తనకంటూ ఓ ప్రత్యేకశైలిని అలవర్చుకున్నారు. తర్వాత భిన్నమైన చిత్రాలను రూపొందించారు. 1974లో తాతా మనవడు సినిమాతో సినీ ప్రస్థానం ప్రారంభించిన దాసరి తొలి సినిమాకే నంది అవార్డు అందుకొని సంచలనం సృష్టించారు. తాతా మనవడు, స్వర్గం నరకం, మేఘసందేశం, మామగారు అనేక అవార్డులు తెచ్చిపెట్టాయి. మేఘ సందేశం చిత్రాన్ని కేన్స్, షికాగో, మాస్కో అంతర్జాతీయ చలన చిత్రోత్సవాల్లో ప్రదర్శించారు. దాసరి తిసిన బొబ్బిలి పులి , సర్దార్ పాపారాయుడు చిత్రాలు నందమూరి తారక రామారావు రాజకీయ ప్రవేశములో ప్రధానపాత్ర వహించాయి. మామగారు, సూరిగాడు, ఒసేయ్ రాములమ్మ చిత్రాలు దాసరి నటనా కౌశలానికి మచ్చు తునకలుగా మిగిలాయి. ఆ సినిమాలలో నటనకు దాసరి అనేక విమర్శకుల ప్రశంసలు , బహుమతులు అందుకున్నారు. 1947, మే 4న పశ్చిమ గోదావరి జిల్లా, పాలకొల్లులో జన్మించారు. ఆయన తండ్రి తరం వరకూ వారి కుటుంబంలో ఎవరూ చదువు కోలేదు. దాసరిని చదివించే క్రమంలో, ఆరో తరగతి కొచ్చేసరికి వారి ఆర్థిక పరిస్థితి బాగా దెబ్బతింది. స్కూలు ఫీజు మూడుం పావలా కట్టడానికి కూడా డబ్బులేక బడి మాని, ఒక వడ్రంగి దుకాణంలో నెలకు రూపాయికి పని చేయాల్సి వచ్చింది. అయితే ఒక మాస్టారు సాయంతో మళ్ళీ చదువు కొనసాగించారు. రామోజీ రావు వార్తాపత్రిక ఈనాడుకు ధీటుగా భావించి ఉదయం దినపత్రికను ఆయన ప్రారంభించి, కొత్త జర్నలిజానికి పురుడు పోశారు. ఎందరినో జర్నలిస్టులు తీర్చిదిద్దారు. రాజీవ్ గాంధీ పాలనా కాలములో, దాసరి కాంగ్రెస్ పార్టీ పక్షాన ఔత్సాహికులై ఎన్నికల ప్రచారము సాగించారు. రాజీవ్ హత్యానంతరం పార్టీకి కాస్త దూరంగా జరిగారు. 1990 దశకం చివరిలో ఆయన తెలుగు తల్లి పేరిట రాజకీయ పార్టీని ప్రారంభించారు. ఈ పార్టీకి కోస్తా ప్రాంతాలలోని కాపు వర్గాల నుండి మంచి స్పందన లభించింది. తర్వాత మాత్రం కాంగ్రెస్ పార్టీకి అనుకూలురై, కాంగ్రెస్ పార్టీ తరపున రాజ్యసభకు ఎన్నిక అయ్యారు.


తెలంగాణ రాష్ట్రంలో
www.telanganakeratam.net
తెలంగాణ కెరటం
TELANGANA KERATAM
తెలుగు దినపత్రికలో పనిచేయుటకు విలేకరులు కావలెను
రాష్ట్రంలో జిల్లాల వారిగా స్టాఫ్ రిపోర్టర్లు, జిల్లా స్టాఫ్ ఫోటోగ్రాఫర్లు, జిల్లా క్రైమ్ రిపోర్టర్లు, నియోజకవర్గం ఆర్.సి ఇంఛార్జీలు, మరియు మండల రిపోర్టర్లు కావలెను.
అక్రమాలను బయటకు తీయాలనుకుంటున్నారా అయితే తెలంగాణ కెరటం యాజమాన్యంతో చేతులు కలపండి మేము మీవెంట ఉంటాం.
అర్హత నిజం నిర్భయంగా రాయగలిగే సత్తా ఉండాలి అదే మీ అర్హత.
సంప్రదించండి : 97033 50663


# కొనుగోలు చేసిన ధాన్యానికి మద్దతు ధర రైతుల బ్యాంకు అకౌంట్లో జమ చేసే విధంగా చర్యలు

### - మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్



**తెలంగాణ కెరటంఉమ్మడి మెదక్ జిల్లాప్రధాన ప్రతినిధి మే 30:** గత సంవత్సరం కంటే ఈ సంవత్సరం 70,000 మెట్రిక్ టన్నుల ధాన్యం అదనంగా కొనుగోలు చేయడం జరిగింది. ఇప్పటివరకు 2, లక్షల 60, వేల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు రైతులు ఎవరు అధైర్యపడవద్దు జిల్లా పాలనయంత్రాంగం అండగా ఉంది. కొనుగోలు పూర్తి చేసుకున్న 300 సెంటర్స్ మూసివేత. వాతావరణ అనుకూల ప్రభావంతోదాన్యం కొనుగోలు ముగింపు దశలో ఉన్నది. నాణ్యత గల ధాన్యాన్ని మిల్లులకు ఎగుమతి చేసి రైతులకు లబ్ధి చేకూర్చే విధంగా చర్యలు. ఇంకా సుమారు పదివేల మెట్రిక్ టన్నులు కొనుగోలు చేయాల్సి ఉంది కలెక్టర్ రాహుల్ రాజ్ అన్నారు. క్షేత్రస్థాయిలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను పరిశీలించిన జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ గురువారం కౌడిపల్లి మండలం వెల్మ కన్య గ్రామంలో నీ ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించిన జిల్లా కలెక్టర్ సంబంధిత అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూవాతావరణ సమతుల్యతతో కొనుగోలు ప్రక్రియ ప్రశాంతంగా నడుస్తూ ముగింపు దశకు వచ్చిందనిసంతోషింతు తగ్గ విషయమని రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారని చెప్పారు. కొనుగోలు చేసిన ధాన్యాన్ని వెంటనే ఎగుమతి చేయించి సకాలంలో రైతుల ఖాతాలో డబ్బులు జమ చేసే విధంగా పగడ్బందీగా చర్యలు తీసుకుంటున్నామన్నారు. జిల్లాలో ఇప్పటివరకు 02 లక్షల 60 వేల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేసినట్లు 300 సెంటర్స్ మూసి వేయడం జరిగిందని,ఇంకా 100 సెంటర్లో కొనుగోలు ప్రక్రియ నడుస్తుందని రాబోవు నాలుగు రోజుల్లో కొనుగోలు పూర్తిచేసుకుని ఆ కేంద్రాలు కూడా ముగింపు దశకు చేరుకుంటాయని వివరించారుఇంకా మిగిలి ఉన్న 10 వేల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని వేగవంతంగా పూర్తి చేసే విధంగా పగడ్బందీగా చర్యలు తీసుకున్నామన్నారు మంచి నాణ్యత గల బియ్యాన్ని వేరే జిల్లాలకు పంపిస్తున్నామని కలెక్టర్ వివరించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు కొనుగోలు కేంద్రాల నిర్వహకులు తదితరులు పాల్గొన్నారు.

# సిఐటియు ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా దుబ్బాకలో సీఐటీయూ జెండా ఆవిష్కరణ





**దుబ్బాక:మే30,(తెలంగాణ కెరటం)**

సిద్ధిపేట జిల్లా దుబ్బాక పట్టణంలో ఆర్య వైశ్య భవన్ లో సరళికృత ఆర్థిక విధానాలు కార్మిక వర్గం పై ప్రభావం అనే అంశంపై భాస్కర్ అధ్యక్షతన సెమినార్ నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా కోశాధికారి భాస్కర్ మాట్లాడుతూ, భారత కార్మికోద్యమ చరిత్రలో సిఐటియు ఆవిర్భావం అనేది ఒక చారిత్రాత్మకమైన అవసర నేపథ్యంలో ఏర్పడ్డదని తెలిపారు. 1970 మే 30వ తేదీన పశ్చిమ బెంగాల్ రాష్ట్రంలోని కలకత్తాలో ఆవిర్భవించిందని నేటికి 54 సంవత్సరాలు పూర్తి చేసుకుంటుందని తెలిపారు. సీఐటీయూ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా కార్మిక వర్గానికి శుభాకాంక్షలు తెలిపారు. సిఐటియు నినాదమే ఐక్యత పోరాటంతో ప్రారంభమై దేశవ్యాప్త కార్మిక సంఘంగా విస్తరించిందని గుర్తు చేశారు. నూతన ఆర్థిక విధానాలు దేశంలో 1991లో కాంగ్రెస్ ప్రభుత్వం ఆయాంలో తెచ్చారని ముఖ్యంగా సరళీకరణ, ప్రైవేటీకరణ,ప్రపంచీకరణ పేర్లతో అమలు చేయడానికి ప్రయత్నం జరిగిందని తెలిపారు. ప్రపంచ బ్యాంకు షరతులకు లోబడి దేశంలో నూతన ఆర్థిక విధానాలను ప్రవేశపెట్టారని వీటి వలన పెట్టుబడుల సేకరణ పేరిట విదేశీ ,స్వదేశీ కార్పొరేట్ ధనవంతులకు పన్నులను అనూహ్యంగా తగ్గింపు చేయడం నిబంధనలు అన్నిటిని సడలింపు చేసి కార్మిక చట్టాలను కూడా సరళం చేయడం జరిగిందని ఆవేదన వ్యక్తం చేశారు. ముఖ్యంగా ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటీకరించడం ప్రారంభమైందని గుర్తు చేశారు. ఈ విధానాలు 2014 తర్వాత నరేంద్ర మోడీ బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుండి మరింత దూకుడుగా అమలు చేస్తున్నారని విమర్శించారు. మతోన్మాద కార్పొరేట్ విధానాలతో దేశంలోనే ప్రభుత్వ రంగ సంస్థలైన ఎయిర్ ఇండియా, హిందుస్థాన్ జింక్ ,ఎల్ఐసి, ఎచ్‌టీఎల్ లాంటి అనేక సంస్థలను ప్రైవేటీకరణ చేస్తూ దేశ సంపదను లూటీ చేస్తున్నారని విమర్శించారు .27 బ్యాంకులను 12 బ్యాంకులకు కుదించి వాటిని మరింత తగ్గించి కార్పొరేట్లకు అప్పగించాలని కుట్రలు చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇన్సూరెన్స్ ,రైల్వే, ఎల్ఐసి రంగాలలోకి విదేశీ, స్వదేశీ పెట్టుబడులను ఆహ్వానిస్తూ షేర్లను అమ్మేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయని విమర్శించారు. ఈ విధానాలు దేశ ఆర్థిక వ్యవస్థకు పెనుముప్పుగా మారుతుందని దీనికి వ్యతిరేకంగా సిఐటియు మొదటి నుండి దేశవ్యాప్తంగా 22 జాతీయ సమ్మెలు నిర్వహించిందని గుర్తు చేస్తారు. 29 రకాల కార్మిక చట్టాలను రద్దుచేసి కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోడ్ లు తీసుకువచ్చి కార్మికులను కట్టు బానిసలుగా తయారు చేసే విధానాలు బిజెపి మోడీ ప్రభుత్వం చేస్తుందని మండిపడ్డారు . ఈ నాలుగు లేబర్ కోడ్ లను ఇప్పటికే గుజరాత్, ఉత్తరప్రదేశ్ ,మధ్యప్రదేశ్, రాజస్థాన్లో అమలు జరుగుతున్నాయని విమర్శించారు. నిరుద్యోగం ఎన్నడూ లేని విధంగా ఈ పదేండ్ల కాలంలో పెరిగిందని ఆవేదన వ్యక్తం చేశారు. హంగర్ ఇండెక్స్ రిపోర్ట్ ప్రకారం 125 దేశాల్లో ఆకలి సూచిలో మన దేశం 111వ స్థానంలో ఉండడం ఆందోళన కలిగించే విధానమని బిజేపీ మోడీ ప్రభుత్వ విధానాలే కారణమని అన్నారు. ఈ విధానాలకు వ్యతిరేకంగా సిఐటియు దేశవ్యాప్తంగా కార్మిక సంఘాలను కార్మికులను ఐక్యం చేసి ఒకే వేదికపై దేశవ్యాప్త సమ్మెలకు పోరాటాలకు పిలుపులు తీసుకున్నదని అన్నారు. కార్మికులు ఐక్యంగా ఉండకుండా కులం ,మతం, అస్తిత్వ భావజాలతో కార్మికుల మధ్యన భావోద్వేగాలు రెచ్చగొడుతూ కార్మికుల ఐక్యతకు విఘాతం కలిగించే ప్రయత్నాలు జరుగుతున్నాయని విమర్శించారు. రాజ్యాంగం కల్పించిన హక్కులపై దాడి జరుగుతుందని రిజర్వేషన్స్ సైతం రద్దు చేసే కుట్రలు జరుగుతున్నాయని విమర్శించారు. ఇందులో భాగంగానే సిఏఏ ,ఎన్ ఆర్ సి ,ఎన్ పి ఆర్ లను తీసుకువచ్చిందని 370 ఆర్టికల్ని రద్దు చేసిందని మణిపూర్ అస్సాం మిజోరం తదితర ఈశాన్య రాష్ట్రాలలో మైనార్టీ గిరిజనులపై అత్యాచారాలు, హత్యలు జరిగాయని తెలిపారు. ఈ నేపథ్యంలో సిఐటియుగా దేశవ్యాప్తంగా కార్మిక వర్గాన్ని ఐక్యం చేస్తూ రాజకీయ చైతన్యం కలిపిస్తూ కార్మిక వ్యతిరేక,మతోన్మాద, కార్పొరేట్ ప్రభుత్వాలకు వ్యతిరేకంగా పోరాడుతూ దేశాన్ని రక్షించే విధంగా ముందుకు సాగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో వివిధ రంగాల కార్మికులు ఎల్లయ్య ,రాజు, బాలరాజు ,ప్రవీణ, వసంత, భాగ్యలక్ష్మి ,శారద ,మంజుల ,లక్ష్మి, యాదమ్మ ,కవిత ,శ్రీనివాస్ , భత్తుల రాజు ,మెరుగు రాజు, మల్లేశం ,లింగం ,కనకరాజు వివిధ రంగాల కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

# బిసీ సంక్షేమ సంఘం జిల్లా ఉపాధ్యక్షుడిగా గొడిశాల సుభాష్ గౌడ్

### -నియామక పత్రాన్ని అందజేసిన జాతీయ అధ్యక్షులు: జాజుల శ్రీనివాస్ గౌడ్



**తెలంగాణ కెరటం చిగురుమామిడి మండల ప్రతినిధి మే 30**

తెలంగాణ బీసీ సంక్షేమ సంఘం కరీంనగర్ జిల్లా ఉపాధ్యక్షుడిగా చిగురుమామిడి మండలం రేకొండ గ్రామానికి చెందిన రిటైర్డ్ ఏఎస్పై గొడిశాల సుభాష్ గౌడ్ నియమితులయ్యారు. గురువారం కరీంనగర్ లో జరిగిన బీసీ సంక్షేమ సంఘం సమావేశంలో సుభాష్ గౌడ్ కు నియమాకపత్రాన్ని సంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్, రాష్ట్ర ప్రధానకార్యదర్శి ఎన్నం ప్రకాష్, రాష్ట్ర ప్రచారకార్యదర్శి దాసరి ప్రవీణ్ కుమార్ నేత, జిల్లా అధ్యక్షుడు నాగుల కనకయ్య గౌడ్ చేతుల మీదుగా అందజేశారు. నూతనంగా నియమితులైన జిల్లా ఉపాధ్యక్షుడు గొడిశాల సుభాష్ గౌడ్ మాట్లాడుతూ గ్రామస్థాయి నుంచి బీసీ సంక్షేమ సంఘం బలోపేతానికి తనవంతుగా కృషి చేయనున్నట్లు ఆయన పేర్కొన్నారు. తనపై నమ్మకంతో పదవి ఇచ్చినందుకు జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్ గౌడ్, ఎన్నం ప్రకాష్, నాగుల కనకయ్య, నా పదవికి ప్రత్యక్షంగా సహకరించిన రాష్ట్ర ప్రచారకార్యదర్శి దాసరి ప్రవీణ్ కుమార్ నేత మరియు నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షుడు గీకురు రవీందర్, మండల అధ్యక్షుడు శ్రీరామోజు రాజ్ కుమార్, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ బుర్ర శ్రీనివాస్ మండల యూత్ అధ్యక్షుడు మోర ప్రవీణ్ కుమార్, మండల గౌడ సంఘం అధ్యక్షుడు బొమ్మగాని వెంకటేశం తదితరులు పాల్గొన్నారు

# ఉమామహేశ్వర దేవస్థాన కమిటీ చైర్మన్ రేసులో బీరం మాధవరెడ్డి



**తెలంగాణ కెరటం నాగర్ కర్నూలు జిల్లా ప్రతినిధి, (మే 30)**

నాగర్ కర్నూలు జిల్లా అచ్చంపేట మండల పరిధిలో గల శ్రీశైలం ఉత్తర ముఖ ద్వారమైన శ్రీ ఉమామహేశ్వర దేవస్థానం ఆలయ నూతన కమిటీ చైర్మన్ ఎన్నిక రేస్ లో అచ్చంపేట మండలం పులిజాల గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు బీరం మాధవరెడ్డి ఉన్నట్లు సమాచారం. ఈ మేరకు అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ పరిశీలనలో ఆయన పేరు ప్రస్తావనకు వచ్చినట్లు పార్టీ వర్గాల ద్వారా సమాచారం. ఎన్నికల కోడ్ ముగియగానే పార్టీ బలోపేతం కోసం అంకితభావంతో పనిచేసిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులకు నామినేటెడ్ పదవులను కాంగ్రెస్ పార్టీ అధిష్టానం ప్రకటించడం విదితమే పార్టీ బలోపేతం కోసం ఎన్నో ఏళ్లుగా కృషి చేసిన నాయకుల పేర్లు ఎమ్మెల్యే దృష్టిలో ఉందని ఆది నుంచి వంశీకృష్ణకు చేదోడు వాదోడుగా ఉంటున్న మాధవరెడ్డికి ఈ పదవి ఆయనకే దక్కన్ ఉన్నట్లు పార్టీ ముఖ్య శ్రేణులు భావిస్తున్నారు. సమర్ధవంతమైన నాయకుడు అయిన వ్యక్తికి అప్పగిస్తే ఆలయ అభివృద్ధి చెందుతుందన్నారు. మాధవరెడ్డికి చైర్మన్ పదవి అప్పగించాలన్న మండల పార్టీ నాయకులు సైతం సానుకూలంగా ఉన్నట్లు సమాచారం.

# ఆర్యవైశ్యులకు కాంగ్రెస్ ప్రభుత్వం అండగా ఉంటుందిఎమ్మెల్యే డాక్టర్ వంశీ కృష్ణ



**తెలంగాణ కెరటం నాగర్ కర్నూలు జిల్లా ప్రతినిధి, (మే 30):**

తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం ఆర్యవైశ్యులకు అండగా ఉంటుందని ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ అన్నారు. గురువారం అచ్చంపేట మండల పరిధిలో గల శ్రీ ఉమామహేశ్వర పుణ్యక్షేత్రం వద్ద తెలంగాణ రాష్ట్ర ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ నాగర్ కర్నూల్ జిల్లా నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారోత్సవానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ఆర్యవైశ్యులకు అన్ని విధాలుగా అండగా ఉంటుందని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నూతనంగా ఆర్యవైశ్య కార్పొరేషన్ కూడా ఏర్పాటు చేసి దానికి ఒక మహిళ నేత శ్రీమతి కాల్వ సుజాత గుప్తను చైర్మన్గా నియమించారని అన్నారు. రాష్ట్రంలో మరియు అచ్చంపేట నియోజకవర్గంలో ఉన్న ఆర్యవైశ్యులందరికీ కూడా ఎల్లవేళలా అన్ని విధాలా మీకు అందుబాటులో ఉండి సమస్యలను పరిష్కరిస్తానని అన్నారు. అనంతరం ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణను శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# నకిలీ విత్తనాలమ్మితే కఠిన చర్యలు తప్పవు : ఎస్సై రాములు



**తెలంగాణ కెరటం నాగర్ కర్నూల్ జిల్లా ప్రతినిధి( మే 30):**

నాగర్ కర్నూలు జిల్లా అచ్చంపేట పట్టణంలోని ఫర్టిలైజర్ షాపుల్లో బుధవారం రాత్రి అచ్చంపేట వ్యవసాయ అధికారితో కలిసి ఎస్సై రాములు అకస్మిక తనిఖీలు నిర్వహించారు. ప్రతిషాపును తనిఖీలు చేశారు. ఈ సందర్భంగా ఎస్సై రాములు మాట్లాడుతూ కఠిన చర్యలు తీసుకుంటామని ఫర్టిలైజర్ షాప్ యజమానులు ఈ విషయాన్ని గుర్తుంచుకోవాలని హెచ్చరించారు. నాణ్యమైన విత్తనాలు రైతులకు విక్రయించాలని సూచించారు. నకిలీ విత్తనాలు అమ్మినట్లు రుజువైతే షాపు లైసెన్స్ రద్దు చేస్తామని చట్టపరంగా చర్యలు తీసుకుంటామని వ్యవసాయ అధికారి కృష్ణయ్య షాప్ యజమానులకు చెప్పారు.

# నకిలీ విత్తనాలు విక్రయిస్తే పీడీ యాక్ట్ నమోదు చేయండి.

## వ్యవసాయ, పోలీసుశాఖ ఆధ్వర్యంలో టాస్క్‌ఫోర్స్ బృందాల ఏర్పాట్లు

## టాస్క్‌ఫోర్స్ బృందాలు క్షేత్రస్థాయిలో విస్తృతంగా పర్యటించాలి

## - జిల్లా కలెక్టర్ పి.ఉదయ్ కుమార్





**తెలంగాణ కెరటం నాగర్ కర్నూల్ జిల్లా ప్రతినిధి (మే 30):**
నాగర్ కర్నూల్ జిల్లాలో వానాకాలం సాగు సీజన్ ప్రారంభం కానున్న నేపథ్యంలో నకిలీ విత్తన వ్యాపారంపై అధికారులు పటిష్ట నిఘా పెట్టాలని కలెక్టర్ ఉదయ్ కుమార్ వ్యవసాయ, పోలీస్ అధికారులతో కూడిన టాస్క్ ఫోర్స్ బృందాలను ఆదేశించారు.గురువారం నాగర్ కర్నూల్ కలెక్టరేట్ సమావేశం మందిరంలో జిల్లా కలెక్టర్ ఉదయ్ కుమార్ అధ్యక్షతన వ్యవసాయ పోలీస్ శాఖల అధికారులతో ఏర్పాటు చేసిన టాస్క్ ఫోర్స్ బృందాల అధికారులతో నకిలీ విత్తనాలు, ఎరువులపై తీసుకోవలసిన చర్యలపై సమన్వయ సమావేశం నిర్వహించారు.

ఈ సందర్భంగా కలెక్టర్ ఉదయ్ కుమార్ మాట్లాడుతూవానాకాలం సీజన్‌లో జిల్లాలో 4.59 లక్షల ఎకరాల్లో రైతులు వివిధ పంటలు సాగుచేస్తారని, జిల్లాలో అత్యధికంగా 2,73720 ఎకరాల్లో పత్తి సాగు, 1,40082 ఎకరాల్లో వరి సాగు, 45,237 ఎకరాల్లో మొక్కజొన్న సాగు జరుగుతుందని తెలిపారు.జిల్లావ్యాప్తంగా 663 విత్తన విక్రయ కేంద్రాలు ఉన్నాయన్నారు.నకిలీ విత్తనాలు, ఎరువుల విక్రయాలను అరికట్టడానికి జిల్లాలో మండలానికి ఒక్కో ప్రత్యేక టాస్క్‌ఫోర్స్ బృందాన్ని ఏర్పాటు చేశామన్నారు. పోలీసు, వ్యవసాయశాఖ సంయుక్తాధ్వర్యంలో టాస్క్‌ఫోర్స్ సభ్యులు జిల్లాలోని ప్రాంతాల్లో పర్యటించి సోదాలు నిర్వహించాలన్నారు.రోహిణి కార్తెలో రైతులు దుక్కులు దున్నడం వంటి పనులు చేస్తూ సాగుకు సిద్ధమవుతున్న తరుణంలోఇదే అదునుగా భావించి విక్రయదారులు నకిలీ, నాసిరకం విత్తనాలు రైతులకు అంటగట్టే ప్రయత్నం చేస్తారని, దీంతో అధికారులు నకిలీలపై ప్రత్యేక నజర్ పెట్టాలని కలెక్టర్ ఆదేశించారు.వానాకాలంలో జిల్లాలో రైతులు పత్తి, మొక్కజొన్న, వరి పంటలను అధికంగా సాగు చేస్తుంటారు. ఇదే సమయంలో అనుమతి లేని విత్తనాలు, బీటీ-3 విత్తనాలు, నకిలీ విత్తనాలను వ్యాపారులు మార్కెటింగ్ చేసుకోవడానికి ప్రయత్నిస్తుంటారన్నారు. నకిలీ విత్తనాలు వల్ల దిగుబడి తగ్గి రైతులు తీవ్రంగా నష్టపోయే ప్రమాదం పొంచి ఉందని, దీనిని అరికట్టేందుకు టాస్క్‌ఫోర్స్ ు విస్తృతంగా తనిఖీలు చేపట్టాలని సూచించారు.వ్యవసాయ, పోలీసుశాఖ అధికారులు, సీడ్ సర్టిఫయింగ్ ధ్రువపత్రాలను అధికారులు ఎరువులు, విత్తనాల దుకాణాల్లో విత్తనాలు, పురుగు మందుల స్టాకు క్షుణ్ణంగా తనిఖీ చేయాలన్నారు. రోజువారి విక్రయాలను తనిఖీ చేయాలన్నారు.దుకాణాలకు సంబంధించి లైసెన్సులు, విత్తనాల స్టాక్ జాబితాలను క్షుణ్ణంగా శీలించాలని సూచించారు. విత్తనాలు, ఫర్టిలైజర్ మందుల విక్రయానికి సంబంధించిన రశీదు పుస్తకాలను తనిఖీ చేస్తు గ్రామాల్లో ఏఈవోలు పర్యటించి రైతులకు అవగాహన కల్పించాలని సూచించారు. నకిలీల బారిన పడకుండా రైతులు అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్ కోరారు. లైసెన్సులు పొందిన డీలర్ల నుంచే విత్తనాలు, ఎరువులు, పురుగుల మందు కొనుగోలు చేయాలని, డీలర్ల సంతకంతో కూడిన రశీదు తీసుకోవాలని రైతులకు సూచించారు. కొనుగోలు చేసిన తేదీ, విత్తనాల రకం, పరిమాణం, ధర, లాట్ నంబర్ తదితర వివరాలు పూర్తిస్థాయిలో నమోదు చేయించుకుని సరిచూసుకోవాలన్నారు. రంగు రంగు ప్యాకెట్లను చూసి మోసపోవద్దని, కంపెనీ విశ్వసనీయత, విత్తనాల నాణ్యత, మొలక శాతం వివరాలను పరిశీలించుకోవాలని, విత్తనాలు కొనుగోలు చేసి సాగుచేసిన తదుపరి ఖాళీ విత్తనాల సంచులను పంట చేతికొచ్చే చివరిదశ వరకు జాగ్రత్తగా భద్రపరచాలని సూచిస్తున్నారు. సీజన్ ప్రారంభం అవుతుండడంతో కొందరు బిల్లులు లేకుండా తక్కువ ధరలకు విత్తనాలు అమ్ముతుంటారని,వారిపై వ్యవసాయ, పోలీసు అధికారులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు.ఈ సమావేశంలో అదనపు కలెక్టర్లు కుమార్ దీపక్, కే. సీతారామారావు, జిల్లా వ్యవసాయ అధికారి ఎం చంద్రశేఖర్, డీఎస్పీ శ్రీనివాసులు, వ్యవసాయ పోలీస్ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# గ్రూప్-1 ప్రిలిమినరీ పరీక్షకు అన్ని ఏర్పాట్లు చేయాలి

- పరీక్షకు ముందుగానే అభ్యర్థులు కేంద్రానికి చేరుకోవాలి
- ఎలక్ట్రానిక్ పరికరాలకు పరీక్ష కేంద్రాలలో కి అనుమతి లేదు
- జిల్లా స్థాయిలో కంట్రోల్ రూమ్ ఏర్పాటు : జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్





**తెలంగాణ కెరటంఉమ్మడి మెదక్ జిల్లాప్రధాన ప్రతినిధి మే 30:**
వచ్చే నెల 9 వ తేదీన గ్రూప్-1 ప్రిలిమినరీ పరీక్షకు అన్ని ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ రాహుల్ రాజ్ ఆదేశించారు.వచ్చే నెల 9 వ తేదీన గ్రూప్-1 ప్రిలిమినరీ పరీక్ష నిర్వహణపై జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయం లోని మినీ మీటింగ్ హల్ లో కలెక్టర్ రాహుల్ రాజ్, అదనపు కలెక్టర్ రెవిన్యూ వెంకటేశ్వర్లు, ఏఎస్పీ మహేందర్ వివిధ శాఖల అధికారులతో కలిసి గురువారం సమావేశాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ఉదయం 10.30 గంటల నుండి మధ్యాన్నం 1.00 గంట వరకు కొనసాగే గ్రూప్-1 ప్రిలిమ్స్ పరీక్షకు జిల్లాలో 3912 మంది అభ్యర్థులు హాజరు కానున్నారని తెలిపారు. అభ్యర్థుల సంఖ్యకు అనుగుణంగా జిల్లాలో 10 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేశామని కలెక్టర్ వివరించారు. ప్రిలిమ్స్ పరీక్షకు సంబంధించి ఏవైనా సమస్యలు ఉంటే, జిల్లా స్థాయిలో ప్రత్యేకంగా నెలకొల్పిన కంట్రోల్ రూమ్ 9908696575నెంబర్ కు ఫోన్ చేయవచ్చని సూచించారు. ముందుగానే చేరుకోవాలి పరీక్ష కేంద్రాలలో టేబుల్ డెస్క్ లను ఏర్పాటు చేయాలని సూచించారు. కేంద్రాలలో సిసి కెమరాలను ఏర్పాటు చేయాలని, ప్రశ్నపత్రాలను పంపిణి మొత్తం సిసి కెమరాల ద్వారా కెమరాలు ఏర్పాటు చేయాలని సూచించారు. పరీక్షలకు వచ్చే దివ్యంగులకు ఇబ్బందులు తలెత్తకుండా ఏర్పాటు చేయాలని అన్నారు. పరీక్ష కేంద్రానికి అభ్యర్థులు ముందుగానే చేరుకోవాలని, అలస్యం అయిన వారిని పరీక్షకు అనుమతించడం జరగదని స్పష్టం చేశారు.అదేవిధంగా ప్రతి పరీక్షా కేంద్రంవద్ద మంచినీరు, టాయిలెట్లు సక్రమంగా ఉండేలా చూడాలని, ఎటువంటి ఇబ్బందులు, సమస్యలు తలెత్తకుండా ముందుగానే సరిచూసుకోవాలని పేర్కొన్నారు. పరీక్ష కేంద్రాలకు ఎలక్ట్రానిక్ పరికరాలను పరీక్షను వ్రాసే వారితొ పాటు ఇన్ విజిలేటర్లకు సైతం అనుమతిలేదని తెలిపారు. ఒక్క చీఫ్ సూపరిండింట్ వద్ద తప్ప ఎవ్వరి మొబైల్ ఫోన్ లకు అనుమతి లేదని స్పష్టం చేశారు.పరీక్షా కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలు చేస్తూ, పరిసర ప్రాంతాల్లోని జిరాక్స్ సెంటర్ లను మూసి ఉంచేలా చర్యలు చేపట్టాలని అన్నారు. ఆర్టీసీ అధికారులు విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా బస్సులు నడిపించాలని, ఎలక్ట్రిసిటీ అధికారులు విద్యుత్ సరఫరాలో ఎలాంటి లోపం లేకుండా ఏర్పాటు చేసుకోవాలని ఆదేశించారు. అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పరీక్షకు ఏర్పాటు చేయాలని కలెక్టర్ ఆదేశించారు.సమావేశంలో డిఆర్ఓ మెదక్ పద్మశ్రీ,ఆర్డీవో రమాదేవి జిల్లా విద్యాశాఖ అధికారి రాధాకృష్ణ ,డి ఆర్ డి ఓ,పి డి శ్రీనివాసరావు, హుస్సేన్ ప్రిన్సిపల్ మెదక్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# కల్తీ విత్తనాలు అమ్మితే కఠిన చర్యలు తప్పవు

### - జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్





**తెలంగాణ కెరటంఉమ్మడి మెదక్ జిల్లా ప్రధాన ప్రతినిధి మే 30:**
పచ్చిరొట్ట విత్తనాల పంపిణీ కార్యక్రమాన్ని పరిశీలించిన జిల్లా కలెక్టర్, శుక్రవారం కౌడిపల్లి మండలం నాగన్ పల్లి డిసిఎంఎస్ కేంద్రంలో పచ్చిరొట్ట విత్తనాల పంపిణీ కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ పరిశీలించడం జరిగింది.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ మాట్లాడుతూ కల్తీ విత్తనాలు అమ్మితే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. ఖరీఫ్ సీజన్ సాగులో జిల్లాలో వరి 3,73,509 ఎకరాలలో పంటలు సాగు అవుతాయిని అధికారులు అంచనా వేశారని తెలిపారు. దీనిలో ముఖ్యంగా వరిపంట 327113. ప్రత్తి 40619 ఎకరాలు,మొక్కజోన్న 2820 ఎకరాలు, కంది1125 ఎకరాలు, ఇతర పంటలు 1832 ఎకరాలు సాగుకు ప్రణాళికలు వేయడం జరిగిందని అన్నారు. ఈ మేరకు పక్కా ప్రణాళికతో సాగుకు సంబంధించి విత్తనాలు, ఎరువులు, అందుబాటులో ఉండేలా అన్ని చర్యలు తీసుకున్నామని వివరించారు.ప్రస్తుతం 32088 ప్యాకెట్ల పత్తి విత్తనాలు డీలర్ల దుకాణాలలో అందుబాటులో ఉన్నావని తెలిపారు. ప్రభుత్వ నిబంధనలు పాటించాలని స్పష్టం చేశారు. ప్రతి డీలర్ లైసెన్స్ రెన్యువల్ చేసుకోవాలని, తమ దుకాణంలోని స్టాక్ వివరాలు బోర్డు పై ప్రదర్శించాలని, వాటి వివరాలు ఆన్లైన్ లో ఎంట్రీ చేయాలని సూచించారు. గడువు ముగిసిన ఎరువులు, విత్తనాలు, పురుగు మందులు అమ్మవద్దని పేర్కొన్నారు. ప్రతి అమ్మకానికి సంబంధించి రసీదు రైతులకు అందజేయాలని కలెక్టర్ తెలిపారు. రైతులు కూడా తప్పనిసరిగా బిల్లు తీసుకోవాలని సూచించారు. నకిలీ విత్తనాలు ఎక్కడైనా విక్రయిస్తునట్టు సమాచారం ఉంటే సంబంధిత అధికారులకు తెలియజేయాలని కోరారు. పోలీసులు,వ్యవసాయ అధికారులు,దుకాణాల డీలర్లు కలిసి వీటిని అరికట్టాలని సూచించారు. నకిలీ విత్తనాలు, ఎరువులు,పురుగుమందులు విక్రయిస్తే కఠిన చర్యలు తీసుకుంటామనిహెచ్చరించారు పచ్చిరొట్ట విత్తనాలు నాటుటకు జూన్ రెండవవారం వరకు సమయం ఉన్నదని రైతులు గుర్తించాలన్నారు. పచ్చిరొట్ట పంటలు మెదక్ జిల్లాలో 6,400 క్వింటాల్ అవసరం అవుతాయని ప్రణాళిక వేసుకోవడం జరిగిందని,దీనికి గాను ఇప్పటి వరకు 4,516 క్వింటాళ్ల పచ్చి రొట్ట విత్తనాలు రైతులకు అందించడం జరిగింది. మిగిలిన 1,884 క్వింటాళ్ల విత్తనం కూడా వారం రోజులలో రైతులకు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. కావున రైతులు ఎవరు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని అందరికీ సరిపడా విత్తనాలను అంద చేయుటకు చర్యలు చేపట్టామని తెలిపారు. రైతులు ఎవరు అధైర్య పడవద్దని పచ్చిరొట్ట పంటలు వేసుకోవడానికి ఇంకా సమయం మిగిలి ఉందని భూమిలో సరైన తేమ ఉన్నప్పుడు మాత్రమే విత్తుకోవాలని రైతులకు సూచించారు. పచ్చి రొట్ట విత్తనాలు తీసుకున్న రైతుల వివరాలు ఎప్పటికప్పుడు ఆన్లైన్ చేయాలని వ్యవసాయ శాఖ అధికారులను కలెక్టర్ గారు ఆదేశించడం జరిగింది. వచ్చే పచ్చిరొట్ట విత్తనాల పంపిణీలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా రైతులకు అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ సహాయ సంచాలకులు పుణ్యవతి,మండల వ్యవసాయ అధికారి స్వప్న, వ్యవసాయ విస్తీర్ణ అధికారులు పాల్గొన్నారు.

# గ్రూప్ - 1 పరీక్షను పకడ్బందీగా నిర్వహించాలి



**తెలంగాణ కెరటం 30 మే కామారెడ్డి ప్రతినిధిజూన్ 9**
న నిర్వహిస్తున్న గ్రూప్-1 ప్రిలిమినరీ పరీక్షను తెలంగాణ రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమీషన్ ఆదేశాలననుసరిస్తూ పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ అధికారులను ఆదేశించారు. గురువారం కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్ లో గ్రూప్-1 ప్రిలిమనరీ పరీక్ష నిర్వహణ ఏర్పాట్లపై ఎస్పీ సింధు శర్మ, ట్రైనీ ఎఎస్పీ కాజల్ సింగ్ లతో కలిసి అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భగా వారు మాట్లాడుతూ జిల్లాలో 4,797 మంది అభ్యర్థులు 12 కేంద్రాలలో పరీక్షలు రాయనున్నారని అన్నారు. పరీక్షలు సాఫీగా నిర్వహించుటకు నియమించిన చీఫ్ సూపెరింటెండెంట్లు, డిపార్ట్మెంట్ అధికారులు, రూట్ అధికారులు ముందుగా ఆయా కేంద్రాలను సందర్శించి మౌలిక వసతులు కల్పించాలని, ప్రవాహారి గోడ లేని కేంద్రాలలో తగు బందోబస్తు ఉండేలా చూడాలన్నారు. కేంద్రం పరిసర ప్రాంతాలను శుభ్రం చేయాలని, నిరంతరాయంగా విద్యుత్ సరఫరా ఉండేలా చూడాలని, మంచినీరు, ఫస్ట్ ఎయిడ్ చికిత్సకు ఏఎంఎం లను ఏర్పాటు చేయాలని, సమయానుకూలంగా ఆర్టీసీ బస్సులు నడపాలని అన్నారు. 144 సెక్షన్ అమలు చేస్తూ జిరాక్స్ కేంద్రాలు మూసివేయించాలన్నారు. ని, బయోమెట్రిక్ పద్ధతిన నిర్వహిస్తున్న ఇట్టి పరీక్ష ఉదయం 10. 30 నుండి మధ్యాన్నం 1 గంట వరకు ఆబ్జెక్టివ్ ప్రశ్నలతో ఓఎంఆర్ పద్దతిలో జరుగుతుందన్నారు. ఐడెంటిఫికేషన్ అధికారులు ఉదయం 9 గంటల నుండి అభ్యర్థులను చెక్ చేస్తూ పరీక్ష కేంద్రాలకు 10 గంటల వరకు అనుమతించాలని, ఆ తరువాత ఎవరిని అనుమతించవద్దని, అవసరమైన బయోమెట్రిక్ డేవిస్ లను ఏర్పాటు చేసుకొని ప్రతి ఒక్కరి నుండి బయోమెట్రిక్ తీసుకున్న తరువాత ఎవరిని బయటకు పంపారాదన్నారు. అభ్యర్థుల సౌకర్యార్థం సమయాన్ని తెలియజేసేలా ప్రతి అరగంటకు బెల్ మోగించాలన్నారు. పరీక్ష ముగిసే వరకు అభ్యర్థులను బయటకు పంపరాదని స్పష్టం చేశారు. అభ్యర్థులు చెప్పులు మాత్రమే ధరించాలని, షూస్ , ఎలక్ట్రానిక్ గాడ్జెస్ అనుమతి లేదని స్పష్టం చేశారు. రీజినల్ కో ఆర్డినేటర్లు, చీఫ్ సూపెరింటెండెంట్లు, డిపార్ట్మెంటల్ అధికారులు, తదితరులు అందరు సమన్వయంతో పనిచేయాలని, ఇందుకోసం జూన్ 7 న శిక్షణ ఇవ్వనున్నామన్నారు. ఈ సమావేశంలో ఆర్డీఓ రంగనాథ రావు, డీఈఓ రాజు, లింగం, ఆర్.టి.ఏ శ్రీనివాస్ రెడ్డి, ఆర్టీసీ డిపో మేనేజర్ ఇందిర, విద్యుత్, మునిసిపల్ తదితర శాఖల అధికారులు, కలెక్టరేట్ సూపరింటెండెంట్ జ్యోతి పాల్గొన్నారు.

# రక్త దానం చేసిన రెడ్ క్రాస్ జిల్లా సమన్వయకర్త డాక్టర్ బాలు 73 వ సారి రక్తదానం చేసిన డాక్టర్ బాలు



**.తెలంగాణ కెరటం 30 మేకామారెడ్డి ప్రతినిధి .**
అత్యవసర పరిస్థితుల్లో ఉన్న వృద్ధురాలికి ఓ పాజిటివ్ రక్తం అందజేత.కామారెడ్డి జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ వైద్యశాలలో అత్యవసరంగా రాజవ్వ (68) కి ఆపరేషన్ నిమిత్తమై ఓ పాజిటివ్ రక్తం అవసరం కావడంతో వారి కుటుంబ సభ్యులు ఐవిఎఫ్ సేవాదళ్ రాష్ట్ర చైర్మన్,రెడ్ క్రాస్ జిల్లా సమన్వయకర్త డాక్టర్ బాలు ను సంప్రదించడంతో 73వ సారి రక్తదానం చేసి ప్రాణదాతగా నిలవడం జరిగింది. ఈ సందర్భంగా డాక్టర్ బాలు మాట్లాడుతూ 2007వ సంవత్సరంలో కామారెడ్డి రక్తదాతల సమూహాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని ఆపదలో ఉన్న వారికి సకాలంలో రక్తాన్ని అందజేయడం కోసం నిరంతరాయంగా కృషి చేయడం జరుగుతుందని,వేలాది మందికి సకాలంలో రక్తాన్ని అందజేసి ప్రాణాలను కాపాడడం జరిగిందని,సంవత్సర కాలంలోనే తలసేమియా వ్యాధితో బాధపడుతున్న చిన్నారులకు 2500 యూనిట్లకు పైగా రక్తాన్ని అందజేసి రక్తదానంలో దేశంలోనే మొదటి స్థానంలో కామారెడ్డి జిల్లాను నిలపడం జరిగిందన్నారు.ప్రపంచంలోనే డబ్బు లేకుండా చేయగలిగే అత్యంత విలువైన సహాయం రక్తదానం మాత్రమేనని రక్తదానానికి ముందుకు రావాలని అన్నారు.రక్తదానానికి సహకరిస్తున్న రక్తదాతలకు,మీడియా ప్రతినిధులకు, ఐవీఎఫ్ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ ఉప్పల శ్రీనివాస్ గుప్తాకు,జిల్లా కలెక్టర్ రెడ్ క్రాస్ జిల్లా అధ్యక్షులు జితేష్ వి పాటిల్,రెడ్ క్రాస్ జిల్లా చైర్మన్ రాజన్నకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కామారెడ్డి రక్తదాతల సమూహ ప్రధాన కార్యదర్శి గంప ప్రసాద్,ఉపాధ్యక్షులు డాక్టర్ పుట్ల అనీల్ కుమార్,టెక్నీషియన్ అరుణ్ లు పాల్గొనడం జరిగింది.

# జిల్లాలో షీ టీమ్స్ ఆధ్వర్యంలో ప్రజలకు అవగాహన కల్పించడం జరిగింది - జిల్లా ఎస్పీ డాక్టర్. బాలస్వామి




**తెలంగాణ కెరటంఉమ్మడి మెదక్ జిల్లాప్రధాన ప్రతినిధి మే 30:**
మెదక్ జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో జిల్లా ఎస్పీ డాక్టర్.బాలస్వామి ఆదేశానుసారం మెదక్ జిల్లా షీ టీమ్స్ ఆద్వర్యంలో ప్రజలకు షీ టీమ్స్ యొక్క కార్యకలాపాలపై మెదక్ మండలం గ్రామం గుట్ట కిందపల్లె గ్రామంలో ఉపాధి హామీ పథకం కింద పని చేసే ప్రజలకు అవగాహన కల్పించడం జరిగింది.ఈ సందర్భంగా షీ టీమ్స్ బృందం వారు మాట్లాడుతూ ఎవరైనా పోకిరీలు అమ్మాయిల పట్ల అసభ్యంగా ప్రవర్తించిన మాట్లాడిన లేదా వాళ్లతో ఫోటోలు దిగే మోసం చేసిన లేదా ఎప్పుడో దిగిన ఫోటోలను మార్ఫింగ్ చేసి వేరే వ్యక్తులకు షేర్ చేస్తానని బెదిరించిన బ్లాక్ మెయిల్ చేసిన ఇబ్బందులకు గురి చేసిన వారి వెంటపడిన వేదించి సతాయించిన వెంటనే షీ టీమ్స్ నెంబర్ 8712657963 కి ఫిర్యాదు చేయాలని మీ పేరు వివరాలు గోప్యంగా ఉంచబడతాయని మైనర్ అమ్మాయిలకు పెళ్లిళ్లు ఎక్కడైనా జరిగిన చో చైల్డ్ హెల్ప్ లైన్ 1098 ,డయల్ 100 కి కాల్ చేయాలని మహిళలు, అమ్మాయిల జోలికి వెళ్లి పొరపాటున చిన్న కేసైనా కూడా ప్రభుత్వ ఉద్యోగం రాదని తెలుపనైనది చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడినచో చట్టరీత్య చర్యలు తప్పవు అని వివరించనైనది అలాగే ఈవ్-టీసింగ్ గురించి, మహిళలపై చిన్నారులపై జరుగు నేరాలు, మూఢనమ్మకాలు,బాల్య వివాహాలు, మహిళా రక్షణ, మొదలగు విషయాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. చిన్నపిల్లలను వెట్టిచాకిరి నుండి బయటపడేసి వారి బాల్యాన్ని అందమైన జీవితంగా మలచుకోవడానికి బాటలు వేయడం అని తెలిపినారు. అదేవిధంగా ఎవరైనా బాలల చేత పనులు చేయిస్తే వారు బాలకార్మిక చట్టం కింద శిక్షార్హులు అవుతారని, 18 సంవత్సరాలలోపు బాలబాలికలను పనిలో పెట్టుకోకూడదని, అదేవిధంగా గృహాల నందు పిల్లలను ఇంటి పని చేయడానికి పెట్టుకున్నా వారు కూడా ఈ చట్టం కింద శిక్షార్హులు అవుతారని, బాలలు ఎవరైన తమ ప్రాంతాల్లో పనిచేస్తున్నట్లు తెలిస్తే 1098 కి సమాచారం అందించాలని ఎలాంటి ఆపద సమయంలో నైనా డయల్100 కు కాల్ చేసి పోలీస్ వారికి సమాచారం ఇవ్వాలని అన్నారు. మహిళలు మరియు చిన్న పిల్లల రక్షణ విషయంలో జిల్లా పోలీసు శాఖ పటిష్టమైన చర్యలు చేపట్టడం జరిగిందని తెలియజేశారు. ఆకతాయిలు వలన మహిళలకు ఎలాంటి ఇబ్బందులు ఎదురైనా వెంటనే 8712657963 నంబరుకు ఫోన్ చేసి కానీ, వాట్సాప్ ద్వారా మెసేజ్ చేసి ఫిర్యాదు చేయవచ్చని తెలిపారు. ఫిర్యాదును అందుకున్న వెంటనే షీ టీం పోలీసులు బాధిత మహిళలకు అండగా నిలుస్తారని తెలిపారు.

## వేద గ్యాస్ట్రో అండ్ లివర్ కేర్ హాస్పిటల్ యందు మూడు రోజులు ఉచిత ఆరోగ్య శిబిరం



**తెలంగాణ కెరటం కామారెడ్డి జిల్లా ప్రతినిధి మే 30**

కామారెడ్డి పట్టణ ంలో గల వేద గ్యాస్ట్రో అండ్ లివర్ హాస్పిటల్ యందు మూడు రోజుల పాటు గ్యాస్ట్రో అండ్ లివర్ కు సంబంధించిన క్యాంప్ నిర్వహించడం జరిగింది. ఈట్టి క్యాంపులలో రోజుకు 50 నుండి 60 మంది చికిత్స కోసం వస్తున్నారు మొత్తం మూడు రోజులుగా వైద్యం అందించారు ఇట్టి క్యాంపుకు వచ్చిన వారందరికీ వారి అనుకూలని బట్టి వారికి కావాల్సిన వైద్యం అంది సున్నం ఈరోజుకి లాస్ట్ కావున తేదీ 30-05-2024 వైద్య క్యాంప్ ఇట్టి అవకాశాన్ని పట్టణ ప్రజలు మరియు ఇతర గ్రామాల వానులు వినియోగించుకోవాలని కోరుతూ. వేద గ్యాస్ట్రో అండ్ లివర్ హాస్పిటల్. డాక్టర్ సద్దునారాలా మెడికల్ గ్యాస్ట్రో ఎంటరలాజిస్ట్మరియు వేదా హాస్పిటల్ స్టాఫ్ యాజమాన్యం పాల్గొన్నారు.

## కాట్రియాల గ్రామ వ్యవసాయ పొలాల వద్ద ఉన్న బోరు మోటార్ల కేబుల్ వైరు చోరీ



**తెలంగాణ కెరటంఉమ్మడి మెదక్ జిల్లా ప్రధాన ప్రతినిధి మే 30 :**

మెదక్ జిల్లా రామాయంపేట మండలం కాట్రియాల గ్రామ శివారులోని వ్యవసాయ పొలాల వద్ద బోరు మోటర్ కి చెందిన కేబుల్ వైర్ గుర్తుతెలియని దుండగులు చేశారు.గత రాత్రి గ్రామానికి చెందిన కంది దుర్గారెడ్డితో పాటు మరో ముగ్గురు రైతులకు చెందిన వ్యవసాయ మోటార్ల వద్ద కేబుల్ వైరును గుర్తుతెలియని దుండగులు చోరి చేశారు. వర్షాకాలం సీజన్ ప్రారంభమవుతున్న నేపథ్యంలో దొంగలు కేబుల్ వైర్ చేయడంతో రైతులకు నష్టం ఏర్పడిందని వారు తెలిపారు కేబుల్ వైర్ చేసిన దొంగలను పట్టుకోవాలని వారు విజ్ఞప్తి చేశారు.

## తెలంగాణ రాజముద్ర ఫైనల్




**హైదరాబాద్ మే 30 (తెలంగాణ కెరటం)**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మరో రెండు రోజుల్లో విడుదల చేసే కొత్త రాజముద్ర ఇదే అంటూ ఓ ఫోటో వైరల్ అవుతోంది. అందులో భారత జాతీయ చిహ్నం (సింహాలు, అశోక చక్రం) అమరవీరుల స్తూపం, వరి విత్తనాలు ఉన్నాయి. తెలుగు, ఉర్దూ, హిందీ, ఇంగ్లిష్ భాషల్లో తెలంగాణ ప్రభుత్వం అని రాసి ఉంది. కొత్త లోగోలో ఎరుపు, ఆకుపచ్చ, నలుపు రంగులు ఉన్నాయి. అయితే ఈ గుర్తును ప్రభుత్వం అధికారంగా ప్రకటించాల్సి ఉంది.

## నూతన వస్త్ర అలంకరణ కార్యక్రమంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే



**తెలంగాణ కెరటం: నారాయణఖేడ్ నియోజకవర్గం ప్రతినిధి మే 30**

సంగారెడ్డి జిల్లానారాయణఖేడ్ మండలం నమ్లిమెట్ గ్రామానికి చెందిన తే%శీ%కటి సుజాత, కుమార్ గారి కూతురు మరియు కుమారుని నూతన వస్త్రాదరణ కార్యక్ర మహొత్సవానికి హాజరై చిన్నారులను ఆశీర్వదించిన నారాయణఖేడ్ మాజీ శాసనసభ్యులు మహా రెడ్డి భూపాల్ రెడ్డి వారితోపాటు గ్రామ మాజీ సర్పంచ్ సత్యపాల్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ ముజామిల్, కౌన్సిలర్లు, అభిషేక్ షట్కర్, విటల్, కో ఆప్షన్స్ సభ్యులు లాయక్, గ్రామ పార్టీ నాయకులు లక్ష్మారెడ్డి, జైపాల్ రెడ్డి, సాయిలు, కుమార్, తదితరులు ఉన్నారు.

# నూతన చట్టాలపై పూర్తి పరిజ్ఞానము పట్టు సాధించాలి

**- జూలై 1 నుండి అమలయ్యే నూతన చట్టాల గురించి పోలీస్ అధికారులకు సిబ్బందికి శిక్షణ కార్యక్రమం**

**- నూతన చట్టాలపై ప్రతి ఒక్కరూ అవగాహన పరిజ్ఞానం పెంచుకోవాలి**

**- రెండు రోజుల శిక్షణలో నూతన చట్టాల గురించి నేర్చుకున్న సెక్షన్ల గురించి పోలీస్ అధికారులను సిబ్బందిని అడిగి తెలుసుకున్న అడిషనల్ డీసీపీ యస్. మల్లారెడ్డి**





**తెలంగాణ కెరటం సిద్దిపేట జిల్లా క్రైమ్ ప్రతినిధి**

పోలీస్ కమిషనర్ డాక్టర్ బి. అనురాధ ఆదేశానుసారం పోలీస్ అధికారులకు సిబ్బందికి జూలై 1 నుండి అమలయ్యే నూతన చట్టాల గురించి కమిషనర్ కార్యాలయంలో శిక్షణ ఇవ్వడం జరుగుతుందన్నారు. కానిస్టేబుల్ నుండి అధికారుల వరకు నెల రోజులలో శిక్షణ పూర్తి చేయడం జరుగుతుందని తెలిపారు. నూతన చట్టాలపై పోలీసు సిబ్బంది సంపూర్ణ అవగాహన పెంచుకోవాలని సూచించారు. దేశంలో నేర న్యాయ వ్యవస్థను పూర్తిగా మార్చేందుకు తీసుకోనున్న చర్యలలో భాగంగాబీ కొత్తగా రూపొందించిన మూడు చట్టాలు - భారతీయ న్యాయ సంహిత ( బివిఎస్), లిభారతీయ నాగరిక్ సురక్ష సంహిత (బిఎన్ఎస్ఎస్), భారతీయ సాక్ష్యా అధినియం (బీఎస్ ఎ)-202 ఈ మూడు చట్టాలు రానున్న జూలై 1, 2024 నుండి అమలులోకి రానున్నాయి. నేపథ్యంలో పలు కేసుల దర్యాప్తు, విచారణలో పాటించాల్సిన నూతన విధానాలపై సిబ్బందికి పూర్తి పరిజ్ఞానం ఉండాలన్నారు. ప్రతి పోలీసు అధికారికి, సిబ్బందికి నూతన చట్టాలపై అవగాహన ఉంటేనే రానున్న రోజుల్లో బాధితుల నుంచి వచ్చే ఫిర్యాదులను ఎలా స్వీకరించాలి, ఏఏ సెక్షన్ల కింద కేసు నమోదు చేయాలి, స్టేషన్ బెయిల్ కు ఎవరు అర్హులు, చార్జ్ షీట్ ఎలా తయారు చేయాలి, నిందితులకు శిక్షలు ఖరారు చేయ డంలో దర్యాప్తు అధికారులు ఎలా వ్యవహరించాలి తదితర అంశాలపై కొత్త చట్టంలో మార్పులు చేర్పులు చేశారు అన్నారు. భారత న్యాయ వ్యవస్థ ఎన్నో సవాళ్లను ఎదుర్కొన్నదనీ, అవసరాన్ని బట్టి ప్రజా భద్రత కోసం ఎన్నో చట్టాల రూపకల్పన జరిగిందన్నారు. ఇప్పుడు అమలులోకి రానున్న నూతన చట్టాలు భారతీయ న్యాయ సంహిత, భారతీయ నాగరిక్ సురక్ష సంహిత, భారతీయ సాక్ష్య అధినియం వంటి అంశాలతో శాంతిభద్రతల పరిరక్షణలో మైలురాయిగా నిలుస్తోందన్నారు. నూతన చట్టాల ద్వారా కేసుల దర్యాప్తు, విధానాలు, విచారణ పద్ధతుల్లో మార్పు వస్తుందని, ప్రజలకు మరింత సమర్థవంతంగా సేవలందించేందుకువీలు దొరుకుతుందన్నారు. ప్రతి ఒక్కొరూ నూతన అంశాలను నేర్చుకోవాలని సూచించారు.ఎస్బి ఇన్స్పెక్టర్ 2 శ్రీధర్, సిసిఎస్ టాస్క్ ఫోర్స్ ఇన్స్పెక్టర్ జానకిరామ్ రెడ్డి, ఐటీ సెల్ ఎస్ఐ నరేందర్ రెడ్డి, జగదేవపూర్ ఎస్ఐ చంద్రమోహన్ పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా నూతన చట్టాల గురించి పోలీస్ అధికారులకు సిబ్బందికి శిక్షణ ఇవ్వడం జరుగుతుంది ఈ శిక్షణలో పోలీస్ అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ ఉత్సవాలకు సిద్ధమైన రాష్ట్ర గీతం జయ జయహే తెలంగాణ

**హైదరాబాద్ (తెలంగాణ కెరటం) మే 30**



తెలంగాణ రాష్ట్ర గీతం జయ జయహే తెలంగాణ గీతాన్ని పలు మార్పులతో ఖరారు చేశారు. తెలంగాణ, అస్థిత్వం, ఆత్మగౌరవం, ప్రతిబింబించేలా 6 నిమిషాల నిడివితో ప్రముఖ గేయ రచయిత అందెశ్రీ రాసిన ఈ గీతాన్ని రెండు నిమిషాల 30 సెకన్లకు కుదించారు. తెలంగాణ ఔన్నత్యం, భావం, భావోద్వేగం దెబ్బతినకుండా ప్రతి ఒక్కరికీ అర్థమయ్యేలా సులువుగా రూపొందిం చారు. ప్రముఖ సంగీత దర్శకులు కీరవాణి ఈ గీతానికి స్వరకల్పన చేశారు. అలాగే తెలంగాణ అధికారిక చిహ్నాం తుది రూపం ఖరా రైంది. ప్రముఖ చిత్రకారులు రుద్ర రాజేశం తయారు చేసిన 12 చిహ్నాల్లో ఒక దాన్ని ఎంపిక చేశారు. బుధవారం సాయంత్రం హైదరాబాద్‌లో అధికారిక చిహ్నం, రాష్ట్ర గీతంపై ముఖ్యమంత్రి సమీక్ష నిర్వహించారు. ఎంపిక చేసిన చిహ్నాంలో కొన్ని మార్పులు చేయాలని వారికి సూచించారు. గత చిహ్నాంలో రాజరిక ముద్ర లకు ప్రతీకగా ఉన్న, కాక తీయ తోరణాన్ని మార్చి ప్రత్యామ్నాయంగా ప్రజా స్వామ్యం, తెలంగాణ ఉద్యమం, త్యాగధనుల బలిదానాలు ప్రతిబింబిం చేలా కొత్త రూపాన్ని చేర్చనున్నారు. చార్మినార్, మూడు సింహాలు, జాతీయ జెండాలోని మూడు రంగులు మొద లైనవి యధాతథంగా ఉండనున్నాయి. తెలంగాణ ఏర్పడి పదేండ్లు గడుస్తున్న నేపథ్యంలో జూన్ 2న సికింద్రాబాద్‌లోని పరేడ్ గ్రౌండ్‌లో ఏర్పాటు చేసిన సభలో రాష్ట్ర చిహ్నం, రాష్ట్ర గీతం, తెలంగాణ తల్లి విగ్రహాన్ని ఆవిష్కరించను న్నారు. ఈ సమీక్షలో ఉపముఖ్య మంత్రి మల్లు భట్టి విక్ర మార్క, పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు, జయజయహే గేయ రచయి త అందెశ్రీ, సంగీత దర్శకు లు కీరవాణి, తెలంగాణ జనసమితి అధ్యక్షులు ప్రొఫెసర్ కోదండరామ్, అద్దంకి దయాకర్, సీఎం సలహాదారు వేం నరెందర్ రెడ్డి, జేఏసీ నేత రఘు తదితరులు పాల్గొన్నారు.

# చెరువు నల్ల మట్టితో అనేక లాభాలు

**- వ్యవసాయ శాఖ అధికారి రాజు నారాయణ**

**- కాట్రియాల, దంతేపల్లి చెరువుల్లో నుండి నల్ల మట్టి తరలింపు**

**తెలంగాణ కెరటంఉమ్మడి మెదక్ జిల్లాప్రధాన ప్రతినిధి మే 30:**



రైతులు వచ్చే వర్షాకాలం కోసం ఈ వేసవికాలంలో చేపట్టవలసిన ముఖ్యమైన కార్యక్రమంలో మొదటిది చెరువు నల్ల మట్టిని పొలాల్లోకి తోలుకోవడం ముఖ్యంగా చెరువు నల్ల మట్టి కోసం చెరువులని తోలుకోవడం ద్వారా వచ్చే వర్షాకాలంలో కురిసేటువంటి వర్షపు నీటిని ఒడిసి పట్టుకొని భూగర్భ జలాలను పెంచుకునే అవకాశం ఉంది అందుకోసం తప్పనిసరిగా సంబంధిత అధికారుల ద్వారా చెరువులలో మట్టి తీసుకోవడం కోసం సరైన అనుమతి తీసుకొని రైతులు చెరువు నల్ల మట్టిని పొలాలకు తరలించడం వల్ల పొలం యొక్క భూసారం పెరగడంతో పాటుగా నీటి నిల్వ ఉంచుకునే శక్తి పెరుగుతుంది అదేవిధంగా నేలలో భౌతిక, రసాయన మార్పుల వల్ల ఉదజని సూచికను స్థిరంగా ఉంచడం ద్వారా పంటలలో గణనీయమైన దిగుబడి పెరిగే అవకాశం ఉంది చెరువు నల్ల మట్టిలో పంటకు కావలసినటువంటి సూక్ష్మ మరియు స్థూల పోషకాలు ఉండడం ద్వారా పంటకు అన్ని విధాలుగా లాభం చేకూరుతుంది ముఖ్యంగా పై ప్రాంతాల్లో ఉన్న పొలాల నుండి భూమి పై భాగంలో ఉన్నటువంటి సారవంతమైన మట్టి వర్షపు నీటి ద్వారా కొట్టుకొని వచ్చి చెరువుల్లో నిక్షిప్తమవుతుంది అదేవిధంగా జంతు కలెబరాలు పంట వ్యర్థాలు పంట అవశేషాలు అన్నీ కూడా ఈ చెరువు నీటిలో నిక్షిప్తం అయ్యి సంవత్సరాల తరబడి భూమిలో కుళ్ళిపోవడం ద్వారా అధిక పోషక విలువలు కూడినటువంటి నల్ల మట్టిగా తయారవుతుంది ఈ నల్ల మట్టిని తరలించడం ద్వారా సేంద్రీయ కర్బన పదార్థం పెరిగి పంటకు మేలు చేసేటువంటి సూక్ష్మజీవులు, వానపాముల యొక్క సంతతి పెరుగుతుంది రైతు స్థాయిలో అతి తక్కువ ధరకు దొరికేటువంటి సేంద్రియ ఎరువు ఈ చెరువులోని నల్ల మట్టి కావున రైతులు తమ పొలాలకు ఈ చెరువు మట్టిని తరలించడం ద్వారా అనేక లాభాలు కలిగే అవకాశం ఉంది ఈ చెరువు నల్ల మట్టి వినియోగంపై దంతేపల్లి గ్రామంలో రైతులకు అవగాహన కల్పించడం జరిగింది. అదేవిధంగా విత్తన కొనుగోలులో తీసుకోవాల్సిన జాగ్రత్తలు మరియు ఈ వేసవి కాలంలో చేయదగినటువంటి వ్యవసాయ పనులు వచ్చే వర్షాకాలంలో సాగు చేసే పంటలలో చీడపీడల నివారణ మరియు విత్తనాల కొనుగోలులో పాటించవలసిన జాగ్రత్తలు, మెలకుల గురించి కాట్రియాల గ్రామంలో రైతులకు అవగాహన కల్పించడం జరిగింది ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి రాజ్ నారాయణ తో పాటుగా వ్యవసాయ విస్తీర్ణ అధికారి సాయి కృష్ణ తో పాటుగా రైతులు పాల్గొన్నారు.

## సర్వోదయా గ్రామ సేవ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన పుస్తక వితరణ కార్యక్రమం: ఖేడ్

**తెలంగాణ కెరటం: నారాయణఖేడ్ నియోజకవర్గం మే 30**





సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ పట్టణంలోని గ్రంధాలయంలో సర్వోదయా గ్రామ సేవ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఫౌండేషన్ సభ్యులు నిర్వహించిన పుస్తక వితరణ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా శాసన సభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవ రెడ్డి పాల్గొన్నారుఆయన మాట్లాడుతూ పోటీ పరీక్షలకు చాలా మంది విద్యార్థులు ప్రిపేర్ అవుతున్నారని , కానీ కొంత మంది బీద మరియు మధ్య తరగతి విద్యార్థులకు పరీక్ష పుస్తకాలు కొనే స్థితిలో ఉన్నారని మరియు వలకి ప్రిపేర్ అవడానికి సానుకూల వాతావరణం లేకపోవడం ఈ రెండు ప్రధాన సమస్యలని అన్నారు ఈ రెండు సమస్యలలో ఒకటైన పోటి పరీక్ష పుస్తకాలను ఉచితంగా గ్రంధాలయనికి డొనేట్ చేస్తున్న సర్వోదయా గ్రామ సేవ అభియాన్ సంస్థ సభ్యులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియచేస్తున్నాని తెలిపారు ,మరియు రెండో సమస్య అయిన ప్రశాంత వాతావరణాన్ని కలగచేస్తున్న గ్రంధాలయ అధికారులకు కూడా ధన్యవాదాలు తెలిపారు చెప్పిన మాట మీద నా స్నేహితుడు మున్సిపల్ వైస్ చైర్మన్ ధరమ్ శంకర్ గ్రంధాలయం లో.వై-ఫై తో పాటు కంప్యూటర్ ఇచ్చినందుకు చాలా సంతోషంగా ఉందని అన్నారు ఇక్కడ చదువు కునే విద్యార్థులు వచ్చే పోటీ పరీక్షల్లో బాగా రాసి మీ తల్లి తండ్రులకి మరియు నియోజకవర్గ నికి మంచి పేరును తేవాలని అన్నారు అనంతరం గ్రంధాలయం లో చదువుతున్న విద్యార్థులు గ్రంధాలయంలో మంచి సదుపాయాలను కలిగించి మమ్మల్ని తమ బిడ్డలుగ భావించి మాతో ఉన్నందుకు శాసన సభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవ రెడ్డి కి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు కార్యక్రమంలో శాసన సభ్యులతో పాటు సంఘ సభ్యులు పాల్గొన్నారు

## ధాన్యం కొనుగోలులో అలసత్వం వద్దు

**- జిల్లా అదనపు కలెక్టర్ వేంకటేశ్వర్లు**



**తెలంగాణ కెరటంఉమ్మడి మెదక్ జిల్లాప్రధాన ప్రతినిధి మే 30:**

స్థానిక శంకరంపెట్ (ఎ) మండలంలోని విరోజ్ పల్లీ, జూకల్ గ్రామాల్లో ఏర్పాటు చేసిన పీసీసీ,ఐ కె పి కేంద్రాలను క్షేత్రస్థాయిలో తనిఖీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ధాన్యం కొనుగోలు ప్రక్రియ చివరి దశలో ఉందని, ధాన్యం కొనుగోలు ప్రక్రియలో సిబ్బంది అలసత్వం చేయొద్దని, సరైన తేమను నమోదు చేయాలని, ధాన్యం కొనుగోలను రికార్డులలో నమోదు చేసి ఆన్లైన్ చేయాలని అన్నారు. శంకరంపేట(ఏ ) ఉన్న రైస్ మిల్ ను ఆకస్మికంగా తనిఖీ చేసి లారీల అన్లోడింగ్ పై అగ్రహం వ్యక్తం చేశారు. లారీలలో అన్లోడింగ్ ప్రక్రియ తరితగతిన పూర్తి చేసి లారీలను త్వరగా ధాన్యం కేంద్రాల వద్దకు పంపించాలని సిబ్బందిపై అగ్రహం వ్యక్తం చేశారు.ధాన్యం కొనుగోలులో సిబ్బంది అలసత్వం చేయవద్దని,ధాన్యం సేకరణలో త్వరగా ఎగుమతులు చేసి రైతులకు న్యాయం చేయాలని సిబ్బందికి సూచించారు.ఈ కార్యక్రమంలో అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## విత్తన చట్టాలకు లోబడి విత్తన వ్యాపారం చేయండి

**- రామాయంపేట సి ఐ వెంకటేశం ఆధ్వర్యంలో విత్తన డీలర్లకు అవగాహన కల్పించారు**

**తెలంగాణ కెరటంఉమ్మడి మెదక్ జిల్లాప్రధాన ప్రతినిధి మే 30:**



రామయంపేట సర్కిల్ ఆఫీస్ నందు సర్కిల్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ వెంకటేశం ఆధ్వర్యంలో మండల వ్యవసాయ శాఖ అధికారులతో కలిసి రామయంపేట మండల వ్యాప్తంగా విత్తన వ్యాపారం చేస్తున్నటువంటి డీలర్లకు అవగాహన కల్పించడం జరిగింది. ఈ సందర్భంగా మాట్లాడుతూ విత్తన నియంత్రణ చట్టం 1983 లోబడి అందరూ విత్తన వ్యాపారం చేయాలని ప్రతి విత్తన డీలరు లైసెన్సు కలిగి ఉండాలని అదేవిధంగా లైసెన్స్ యొక్క గడువు తేదీని సరిచూసుకోవాలని అధికృత విత్తన కంపెనీల నుండి మాత్రమే విత్తనాలు తేవాలని విత్తనాలు తెచ్చేటప్పుడు తప్పనిసరిగా ఇన్వాయిస్ మరియు ప్రిన్సిపల్ సర్టిఫికేట్ కలిగి ఉండాలని విత్తనాలు అమ్మేటప్పుడు ప్రతి రైతుకు బిల్లులు తప్పనిసరిగా ఇవ్వాలని ప్రతి బిల్లు పైన రైతు యొక్క సంతకాలను తీసుకోవాలని పోలీసు మరియు వ్యవసాయ శాఖ అధికారులు తనిఖీలు నిర్వహించినప్పుడు సహకరించి రికార్డులను చూపించాలని కల్తీ విత్తనాలు అమ్మినట్టయితే చట్టపరమైన చర్యలు చేపట్టబడుతాయని డీలర్లకు సూచించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి రాజ్ నారాయణతో పాటుగా సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ రంజిత్ కుమార్ ఇతర అధికారులు పాల్గొన్నారు.

## పరిగి ప్రజల ఆపద్బాంధవుడు మన రామ్మోహన్ అన్న



**తెలంగాణ కెరటం వికారాబాద్ జిల్లా పరిగి ప్రతినిధి 30**

గండీడ్ మండలం కపులాపూర్ ఎంపీటీసీ ఆశన్న అనారోగ్యంతో (పెరాలసిస్) బాధపడుతున్న విషయాన్ని తెలుసుకొని హైదరాబాద్ లోని నిమ్స్ ఆస్పత్రిలో చేర్పించి, డాక్టర్లతో మాట్లాడి వారికి మెరుగైన వైద్యం అందించాలని ఆదేశించిన డిసిసి అధ్యక్షులు,పరిగి ఎమ్మెల్యే డాక్టర్ టి.రామ్మోహన్ రెడ్డి...

## అడుగంటిన శ్రీశైలం జలాశయం



**తెలంగాణ కెరటం నాగర్ కర్నూల్ జిల్లా ప్రతినిధి (మే 30):** నాగర్ కర్నూలు జిల్లా పరిధిలోని శ్రీశైలం జలాశయం నీరు లేక అడుగంటి పోయింది. గత సంవత్సరం వర్షాలు వరదలు లేకపోవడంతో విద్యుత్ ఉత్పత్తికి వ్యవసారంగానికి అతిపెద్ద జలాశయమైన శ్రీశైలం ప్రాజెక్టు వేలవేల పోతుంది. శ్రీశైలం నాగార్జునసాగర్ పులిచింతల ప్రకాశం బ్యారేజీ సోమశిల కండలేరు జలాశయాలు 441 టీఎంసీల నేటి నిల్వస్ అవకాశం ఉండగా ప్రస్తుతం 69.77 పిఎంసి నీరు ఉంది దాదాపు అన్నిచోట్ల డెడ్ స్టోరేజ్ కంటే తక్కువ పడిపోవడంతో నీటిని వాడుకునే పరిస్థితి లేదు. దీంతో రెండు రాష్ట్రాల్లోని ఆయకట్టు రైతులు వరుణ దేవుడి కోసం ఆశగా ఎదురుచూస్తున్నారు.

## ఉమామహేశ్వర స్వామిని దర్శించుకున్న చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం



**తెలంగాణ కెరటం నాగర్ కర్నూల్ జిల్లా ప్రతినిధి,(మే 30):** నాగర్ కర్నూల్ జిల్లా అచ్చంపేట మండల పరిధిలో గల నల్లమల కొండ పై వెలసిన శ్రీశైలం ఉత్తర ముఖద్వారమైన ఉమామహేశ్వర స్వామిని గురువారం చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ తో కలిసి స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఎమ్మెల్యే రాకను తెలుసుకున్న అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ కరీంనగర్ జిల్లా చొప్పదండి ఎమ్మెల్యే శ్రీ మేడిపల్లి సత్యంకు స్వాగతం పలికిఉమామహేశ్వరుడికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.ప్రత్యేక దర్శనం అనంతరం దేవాలయ సందర్శనకు విచ్చేసిన చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం కు ఆలయ విశిష్టత గురించి వివరించి స్వాగతం పలికి శాలువా ఘనంగా సన్మానించారు.

## డ్రైనేజీలో పేరుకుపోయిన చెత్త శుభ్రం చేయని మున్సిపల్ సిబ్బంది



**తెలంగాణ కెరటం చేర్యాల ప్రతినిధి మే 30:** చేర్యాల మున్సిపాలిటీలోని జాతీయ రహదారి పక్కన ఉన్న డ్రైనేజీ కాలువలలో గత కొన్ని చెత్తను శుభ్రం చేయకపోవడంతో డ్రైనేజీ కాలువలలో చెత్త పేరుకుపోయిందని స్థానిక ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మున్సిపల్ సిబ్బంది చెత్తను తొలగించకపోవడంతో అపరిశుభ్ర వాతావరణ నెలకొంది. షాపుల ముందు ఉన్న డ్రైనేజీ కాలువలలో చెత్తను తొలగించకపోవడంతో దుర్వాసనతో పాటు దోమలు, ఈగలు చేరి అంటువ్యాధులు ప్రభాలే అవకాశం ఉందని స్థానిక షాపుల యజమానులు మండిపడుతున్నారు. గత కొన్ని రోజులుగా మున్సిపల్ అధికారులకు ఎన్నిసార్లు చెప్పినా చెత్తను శుభ్రం చేయడం లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇకనైనా అధికారులు స్పందించి డ్రైనేజీ కాలువలలో ఉన్న చెత్తను శుభ్రం చేయాలని కోరుతున్నారు.

# నకిలీ విత్తనాలతో ఏ ఒక్కరైతు మోసపోకూడదు

### - నకిలీ విత్తనాలతో రైతులు మోసపోకుండా పకడ్బందీగా చర్యలు తీసుకోవాలి

### - జిల్లా కలెక్టర్ ఎం.మనుచౌదరి

**తెలంగాణ కెరటం సిద్దిపేట జిల్లా క్రైమ్ ప్రతినిధి**

గురువారం కలెక్టర్ కార్యాలయంలో కమిషనర్ ఆఫ్ పోలీస్ డాక్టర్. అనురాధ తో కలిసి నకిలీ విత్తనాల నియంత్రణపై వ్యవసాయ, పోలీస్ శాఖ అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో నకిలీ విత్తనాలతో ఏ ఒక్క రైతు కూడా మోసపోకుండా వ్యవసాయ మరియు పోలీస్ శాఖ అధికారులు సమన్వయంతో దాడులు నిర్వహించి నకిలీ విత్తనాలను అరికట్టాలని అన్నారు. జిల్లా, డివిజన్, మండల స్థాయిలలో వ్యవసాయ శాఖ మరియు పోలీస్ శాఖల అధికారులు టాస్క్ ఫోర్స్ బృందాలుగా ఏర్పడి ప్రభుత్వ అనుమతి లేకుండా, కంపెనీ లేబుల్ లేకుండా గ్రామాల్లో తిరుగుతూ ధర తక్కువ, అధిక దిగుబడులు వస్తాయని చెబుతూ రైతులను మోసగించే వ్యాపారులు మరియు కంపెనీ అనుమతులు లేకుండా, రైతులకు బిల్లులను ఇవ్వకుండా నకిలి విత్తనాలను అమ్మే షాపులపై దాడులు నిర్వహించి కేసులు నమోదు చేయాలని అన్నారు. అలాగే రైతులకు నకిలీ విత్తనాలపై అప్రమత్తంగా ఉండేల అవగాహన కల్పించాలని అన్నారు. ఇతర రాష్ట్రాల నుండి నకిలీ విత్తనాలు వచ్చే అవకాశం ఉన్నందున ప్రత్యేకంగా తనిఖీలు నిర్వహించాలని అన్నారు.

జిల్లాలో సరిపడు జీలుగు విత్తనాలు అందుబాటులో ఉన్నాయని రైతులెవరు జీలుగా విత్తనాల కోసం ఆందోళన చెందాల్సిన అవసరం లేదని అన్నారు. కమిషనర్ ఆఫ్ పోలీస్ డాక్టర్. అనురాధ మాట్లాడుతూ జిల్లాలో వరి, పత్తి ప్రధాన పంటలు కాబట్టి వాటిలో నకిలి విత్తనాలు అమ్మే అవకాశం ఉన్నందున పోలీస్ మరియు వ్యవసాయ శాఖ అధికారులతో 6 ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి జిల్లా వ్యాప్తంగా ర్యాండంగా విత్తన షాపులు మరియు గోడౌన్లలో దాడులు నిర్వహించడం జరిగిందని ఈ సంవత్సరం ఇప్పటికీ జిల్లాలో నకిలీ విత్తనాల కేసును నమోదు చేయలేదని అన్నారు. రానున్న 15 మరియు 20 రోజులు చాలా ముఖ్యమైనవని నకిలీ విత్తనాల పట్ల రైతులు అప్రమత్తంగా ఉండాలని అన్నారు. నకిలీ విత్తనాలను కలిగి ఉన్న లేదా రైతులకు విక్రయించిన సంబంధిత షాప్ ల యజమానులపై పిడి యాక్ట్ నమోదు చేస్తామని అన్నారు. అనంతరం ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన పథకంపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వ్యవసాయ అధికారులు, మండల స్టాటిస్టికల్ అధికారులు, హార్టికల్చర్ అధికారులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రకృతి వైపరీత్యాల మూలంగా పంట నష్టం కలిగినప్పుడు ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన చాలా ఉపయోగంగా ఉండి






రైతులకు ఆర్థిక చేయూతనందిస్తదని ఈ స్కీం లో రైతులందరినీ చేర్పించాలని వ్యవసాయ అధికారులను ఆదేశించారు. జిల్లాలో వానాకాలం పంట కాలంలో వరి, మొక్కజొన్న, పత్తి, కందులు, టమాట, మ్యాంగో, ఆయిల్ ఫామ్ తదితర పంటలకు జిల్లాలో ఇన్సూరెన్స్ అవకాశము ఉందని దానిని రైతులకు సద్వినియోగం చేయాలని అన్నారు. పంట నష్టం కలిగినప్పుడు రైతులకు మ్యాగ్జిమం లబ్ధి జరిగేలా అధికారులు చూడాలని అన్నారు. జిల్లాలో ఇప్పటివరకు 11105 ఎకరాలలో ఆయిల్ ఫామ్ సాగు చేయడం జరుగుతుందని, ఈ సంవత్సరం నిర్దేశించిన 7717 ఎకరాల సాగు లక్ష్యం చేరేలా రైతులను మోటివేట్ చేసి రైతులతో డిడి కట్టించాలని అన్నారు. అదేవిధంగా ఈజీఎస్ ద్వారా ఆయిల్ ఫామ్, మునగ, మల్బరీ తదితర పంటలు వేసి రైతులు రాయితీ పొందేలా చూడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా హార్టికల్చర్ మరియు సెరికల్చర్ అధికారి సువర్ణ, సిపిఓ చంద్రశేఖర్ రాజు, వ్యవసాయ శాఖ ఎడి లు, మండల వ్యవసాయ అధికారులు, ఏఈవోలు, పోలీస్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# బడిబాటతో బడి బయట పిల్లలంతా బడిలో నమోదు కావాలి

### -అమ్మ ఆదర్శ పాఠశాలల పనులు త్వరితగతిన పూర్తి చేయాలి

### -పాఠశాలలు తెరిచే నాటికి నోట్ బుక్, పాఠ్యపుస్తకాలు, యూనిఫామ్ సిద్ధం

### -నాణ్యమైన గుణాత్మక విద్య ప్రతి విద్యార్థికి అందించడమే లక్ష్యం





**తెలంగాణ కెరట%శీ% నాగర్కర్నూల్ ప్రతినిది (మే 30):** జూన్ 3 నుండి జూన్ 19వ తేదీ వరకు నిర్వహించే బడిబాట కార్యక్రమాన్ని జిల్లాలో విజయవంతంగా నిర్వహించి, బడి బయట పిల్లలను గుర్తించి బడిలో నమోదు చేయాలని జిల్లా కలెక్టర్ ఉదయ్ కుమార్ అధికారులను ఆదేశించారు.గురువారం సమీకృత కలెక్టరేట్ సముదాయంలో జిల్లా, మండల విద్యాశాఖ అధికారులు, స్కూల్ కాంప్లెక్స్ ఉపాధ్యాయులతో సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు.ఈ విద్యా సంవత్సరంలో విద్యా ప్రమాణాలు అమలు, అమ్మ ఆదర్శ పాఠశాలల మరమ్మతుల పనుల పురోగతి, పాఠశాల తెరిసేలోపు విద్యార్థులకు నాణ్యమైన ఏకరూప దుస్తులు తయారు చేసి అందివ్వటం, బడిబాట కార్యక్రమం నిర్వహణ, సంబంధిత విషయాలపై పలు జిల్లా కలెక్టర్ పలు సూచనలు సలహాలు అందించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన గుణాత్మక విద్యను అందించాలని లక్ష్యంతో అధికారులు సంసిద్ధంగా ఉండాలని ప్రతి విద్యార్థి పాఠశాలల్లో ఉండాలి, వారికి విద్య అందాలి, అనే దృఢ సంకల్పంతో అంకుటిత దీక్షతో విద్యాశాఖ పనిచేయాలని చెప్పారు పాఠ్యపుస్తకాలు, నోట్ బుక్స్, సరఫరా విధానాన్ని విద్యాశాఖ అధికారులు అడిగి తెలుసుకున్నారు.ఏకరూప దుస్తులు త్వరితగతిన మహిళా సంఘాల ద్వారా రోజుకు 5000 ఏకరూప దుస్తులు సిద్ధమవుతున్నాయని,నిర్దేశిత గడువు తేదీలోగా సిద్ధంగా ఉంచుకోవాలన్నారు. అమ్మ ఆదర్శ పాఠశాలల మరమ్మత్తుల పనులు మండల వారీగా పురోగతిని అడిగి తెలుసుకున్నారు.బడిబాట కార్యక్రమాన్ని పండుగ వాతావరణంలో నిర్వహించడానికిమూడు కేటగిరీలు వారీగా విద్యార్థిని విద్యార్థులను గుర్తించాలని బడులు తెరిచే సమయానికి అంతా సిద్ధం చేసుకోవాలని పలు సూచన చేశారు.ముఖ్యంగా అంగన్వాడీల నుండి ప్రాథమిక పాఠశాలలకు, ప్రాథమిక పాఠశాలల నుండి ఉన్నత పాఠశాలలకు విద్యార్థులు నమోదు అయ్యేలా ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు చర్యలు తీసుకోవాలని సూచించారు. అమ్మ ఆదర్శ పాఠశాలల పురోగతి పనులను క్షేత్రస్థాయిలో యంఈఓలు హామీ సందర్శించి పూర్తయ్యేలా చర్యలు చేపట్టామని ఈ విద్యా సంవత్సరం చేపట్టబోయే విధివిధానాలపై చర్చించి బడిబాట కార్యక్రమం నిర్వహణపై పలు సూచనలు సలహాలు అందించడం జరిగింది.విద్యా విధానాలను ప్రతిరోజు చేపట్టబోయే కార్యక్రమాలను వాట్సాప్ గ్రూప్ లో పొందుపరచాలన్నారు.ఈ సమావేశంలో అదనపు కలెక్టర్లు కుమార్ దీపక్, సీతారామారావు, ప్రభుత్వ పరీక్షల నిర్వహణ అధికారి రాజశేఖర్ రావు, వివిధ శాఖల సంక్షేమ శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# సబ్సిడీపై ఎరువులు సప్లై చేయాలి తాసిల్దార్ కు వినతి పత్రం ఇచ్చిన రైతు సంఘం నాయకులు

**తెలంగాణ కెరటం నారాయణపేట ప్రతినిధి:** ఖరీఫ్ సీజన్ కు అవసరమైన నాణ్యమైన విత్తనాలు ఎరువులు 50 శాతం సబ్సిడీపై ప్రభుత్వం సరఫరా చేయాలని మక్తల్ తాసిల్దార్ కు వినతి పత్రం ఇవ్వడం జరిగింది ఈ విషయం స్థానిక త్రాసిల్దార్ తో అఖిలభారత ప్రగతిశీల రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు మాట్లాడుతూ ఈ ఖరీఫ్ సీజన్ కు సంబంధించిన రైతుల తమ పొలాలు చదును చేసి విత్తనాలు వేసుకున్నటకు సిద్ధంగా ఉన్నారు రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీ ఎన్నికల్లో ఇచ్చిన వాగ్దానం ప్రకారం రైతులకు నాణ్యమైన విత్తనాలు ఎరువులు వ్యవసాయ పరికరాలు పై 50% సబ్సిడీ ఇవ్వాలి దళిత గిరిజన సన్న కారు రైతులకు ఉచితంగా ఇవ్వాలి పచ్చ రొట్టె విత్తనాలు సంబంధించి జీలుగా జనుము విత్తనాలను రైతులకు సరిపడా పంపిణీ జరగడం లేదు వాటిని వెంటనే సమకూర్చాలి పంటల బీమా అమలు చేస్తూ దానికి అవసరమైన ప్రీమియం ప్రభుత్వమే చెల్లించాలి పంటల నష్టాన్ని గ్రామ యూనిట్గా పంట నష్టాన్ని పరిశీలించి నష్టపరిహారం చెల్లించాలి రెండు లక్షల రుణమాఫీ కుటుంబం యూనిట్ గా తీసుకునే విధంగా ప్రచారం జరుగుతుంది అలా కాకుండా గత వైఎస్ ప్రభుత్వం మాదిరిగా రైతు యూనిట్ గా తీసుకొని ఆగస్టు 15 లోపు రెండు



లక్షల రుణమాఫీ చేసి కొత్త రుణాలని రైతులకు అందించాలి రైతులు పండించిన సన్న దొడ్డు రకం వడ్లకు 500 రూపాయలు బోనస్ చెల్లించాలి స్వామినాథన్ సిఫారసులకు అనుగుణంగా రైతులు పండించిన పంటలకు పెట్టుబడిపై 50 శాతం కలిపి ధరలు నిర్ణయించి మద్దతు ధరలు గ్యారెంటీ చట్టాన్ని అమలు చేయాలి రైతులకు ఈ ఖరీఫ్ సీజన్ కు అవసరమైనటువంటి సమస్యలు పరిష్కరించుటకు మా అఖిల భారత ప్రగతిశీల రైతు సంఘం విజ్ఞప్తి చేస్తుందిపిడి ఎస్ యు.రాష్ట్ర ఉపాధ్యక్షుడు భాస్కర్.అఖిల భారత ప్రగతిశీలరైతు సంఘం మండల కార్యదర్శి పంచదేవ్ పాడు రాజు రైతు సంఘం నాయకుడు గోపాల్ భీమన్న ఆంజనేయులు తదితర రైతులు పాల్గొన్నారు

## డిజైనర్ బండల షాప్ ప్రారంభించిన ఎమ్మెల్యే



**తెలంగాణ కెరటం నాగర్ కర్నూల్ జిల్లా ప్రతినిధి (మే 30):** నాగర్ కర్నూల్ జిల్లా అచ్చంపేట పట్టణంలోని వర్షిణి డిజైనర్ బండలపై పేర్లు మరియు ఫోటోషాప్ చిత్రీకరించే బండల షాపును గురువారం ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ షాప్ లో బండలపై ఫోటోలు పేర్లను చిత్రీకరించే విధానాన్ని పరిశీలించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, స్థానిక ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## భారీ మెజార్టీతో విజయం సాధిస్తాం : బీబీ పాటిల్



**తెలంగాణ కెరీటం నారాయణఖేడ్ నియోజకవర్గం ప్రతినిధి మే 30** సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ నియోజకవర్గం జహీరాబాద్ పార్లమెంట్లో భారీ మెజార్టీతో విజయం సాధిస్తున్నట్లు బిజెపి అభ్యర్థి బీబీ పాటిల్ ధీమా వ్యక్తం చేశారు. కల్లేరు మండలం మాసంపల్లి కూడలిలోని వెంకటాద్రి ఫంక్షన్ హాల్ లో నిర్వహించిన జహీరాబాద్ పార్లమెంట్ ఎన్నికల సమీక్ష సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. అసెంబ్లీ వారిగా ఎన్నికలు జరిగిన తీరును అడిగి తెలుసుకున్నారు. కార్యకర్తలు నాయకులు తన విజయం కోసం కృషిచేసిన అందరికీ ధన్యవాదాలు తెలిపారు.

## మృతురాలు కుటుంబానికి ఆర్థిక సాయం - డాక్టర్ మోహన్ నాయక్ 10000 రూపాయలు ఆర్థిక సాయం



**తెలంగాణ కెరటంఉమ్మడి మెదక్ జిల్లాప్రధాన ప్రతినిధి మే 30:** మెదక్ జిల్లా రామయంపేట మున్సిపాలిటీ పరిధిలోని రెండవ వార్డులో కోమటిపల్లి వడ్డెర కాలనీకి చెందిన పల్లపు నర్సింలు అనారోగ్యంతో చనిపోగా, అతని భార్య కూడా అనారోగ్యంతో కొట్టుమిట్టాడుతుంది. కుటుంబ పోషణ కూడా భారంగా మారి దీనావస్థ స్థితిలో ఉంది. ఈ విషయం తెలుసుకున్న. డాక్టర్ మోహన్ నాయక్ ఆర్థిక ఇబ్బందులతో సతమతమవుతున్న కొమురమ్మకు గల కూతురు పేరుపై 10000 రూపాయలు ఫిక్స్ డిపాజిట్ చేసి, అట్టి బాండ్ పేపర్ ను కొమరమ్మకు ఇచ్చి తన మానవత్వాన్ని చాటుకున్నారు. దీన్ని స్వయంగా డాక్టర్ మోహన్ నాయక్ చేతుల మీదుగా అందజేశారు. ఇతనితో నగరం గ్రామ తాజా మాజీ సర్పంచ్ గేమ్సింగ్, రవి, కూకట్పల్లి తండా గ్రామానికి చెందిన సౌమ్య నాయక్, రామాయంపేట తండాకు చెందిన శ్రీనివాస్ నాయకులు పాల్గొన్నారు.

## ఐదువ రోజు ప్రశాంతంగా ముగిసిన ఇంటర్మీడియట్ పరీక్షలు

### - ఇంటర్మీడియట్ విద్యాధికారి- సత్యనారాయణ

**తెలంగాణ కెరటంఉమ్మడి మెదక్ జిల్లాప్రధాన ప్రతినిధి మే 30:** గురువారం.జరిగిన ఇంటర్మీడియట్ మొదటి సంవత్సర భౌతిక శాస్రం–%×%, అర్థశాస్రం,పరీక్షలు జిల్లాలో ప్రశాంతంగా ముగిసాయి.

మొదటి సంవత్సర పరీక్షలలో జనరల్ విభాగం లో 1919 గాను 1833 విద్యార్థులు హాజరైనారు. ఒకేషనల్ విభాగంలో 101 గాను 97 విద్యార్థులు పరీక్షకు హాజరైనారు.జిల్లాలో ఐదు వ రోజు హాజరు శాతం 96 శాతం గా నమోదైంది. రెండవ సంవత్సర భౌతిక శాస్రం–%××%, అర్థశాస్రం–%××%,పరీక్షలు జిల్లాలో ప్రశాంతంగా ముగిసాయి. రెండవ సంవత్సర పరీక్షలలో జనరల్ విభాగం లో 670 గాను 633 విద్యార్థులు హాజరైనారు.ఒకేషనల్ విభాగంలో 39 గాను 38 విద్యార్థులు పరీక్షకు హాజరైనారు.జిల్లాలో ఐదు వ రోజు హాజరు శాతం 95 శాతం గా నమోదైంది.జిల్లాలో ఉన్నపాపన్నపేట, టేక్మాల్,పెద్దశంకరంపేట్, పరీక్షల కేంద్రాలను ఇంటర్ విద్యాధికారి సత్యనారాయణ పరీక్షల కేంద్రాలను జిల్లాలో చిన్నశంకరంపేట ,చేగుంట ,తూప్రాన్ ,కమిటీ సభ్యుడు శశిధర్ అశోక్ జిల్లా లో ఉన్న కౌడిపల్లి,నర్సాపూర్,పరీక్షా కేంద్రాలను ఫ్లైయింగ్ స్క్వాడ్ బృందం పర్యవేక్షించారు.

## సీఐటీయూ 55వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా జెండా ఆవిష్కరణ



**తెలంగాణ కెరటం మెదక్ జిల్లా ప్రతినిధి:-**
సీఐటీయూ ఏర్పడి దేశంలో 55 సంవత్సరాలుగా కార్మికుల హక్కుల కోసం నిరంతరం కృషి చేస్తూ కార్మిక చట్టాలు పట్టిస్తంగా అమలు చేయడం కోసం నిరంతరం పోరాటం చేస్తుందని సీఐటీయూ మెదక్ జిల్లా ఉపాధ్యక్షులు కడారి నాగరాజు అన్నారు. నర్సాపూర్ లో వివిధ యూనియన్స్ ఆద్వర్యంలో జెండా ఆవిష్కరణ అంతరం కార్మికులకు కార్మిక చట్టాలు అమలు చేయాలని కార్మికుల పక్షాన నిరంతరం పోరాటం చేసేది కేవలం సీఐటీయూ అని అన్నారు. సీఐటీయూ ఆధ్వర్యంలో భవిషత్ లో కార్మికుల హక్కుల కోసం పోరాటాలు ఉదృతం చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పుష్ప, రాములు, ఆంజనేయులు, శ్రీనివాస్, శిఖుర్, లింగం, దాసు, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## మాదిగలకు 12 శాతం రిజర్వేషన్ సాదనే లక్ష్యం

### - జూన్ 7న మాదిగల జనసభలు
### - మాదిగ హక్కుల పరిరక్షణ సమితి వ్యవస్థాపకుడు మైస ఉపేందర్ మాదిగ



**తెలంగాణ కెరటం స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ ప్రతినిధి మే 30**
మాదిగలకు 12% రిజర్వేషన్ సాధనే లక్ష్యం.. ఎంహెచ్ పిఎస్ వ్యవస్థాపక అద్యక్షులు మైస.ఉపేందర్ మాదిగ.. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా జూన్ 7 నుండి జరుగే మాదిగల జన సభలను జయప్రదం చేయాలని మాదిగ హక్కుల పరిరక్షణ సమితి వ్యవస్థాపక అద్యక్షులు మైస.ఉపేందర్ మాదిగ కోరారు. ఉమ్మడి వరంగల్ జిల్లా వ్యాప్తంగా మాదిగల జన సభలను విజయవంతం చేయాలని బుధవారం వరంగల్ జిల్లా ముఖ్య కార్యకర్తల సమావేశంలో మైస.ఉపేందర్ మాదిగ పాల్గొని మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో మాదిగలకు 12% రిజర్వేషన్ సాధనే ఏకైక లక్ష్యంగా మాదిగలు ఎంహెచ్ పిఎస్ సంఘం పనిచేయాలని రాష్ట్ర వ్యాప్తంగా మాదిగల జనజాతర సభలు జూన్ నెల నుంచి అన్ని జిల్లా కేంద్రాలలో నిర్వహించాలని పిలుపునిచ్చారు. మాదిగల జన జాతర సభను ఉమ్మడి వరంగల్ జిల్లా కేంద్రంలో నిర్వహించే తేదిని త్వరలో ప్రకటిస్తామని ఉమ్మడి వరంగల్ జిల్లా నాయకులు కార్యకర్తలు కార్యక్రమం విజయవంతం చేయడానికి సిద్ధపడాలని కోరారు.

## గురుకుల పాఠశాలలో గెస్ట్ పోస్టులకై దరఖాస్తు చేసుకోండి




**తెలంగాణ కెరటం, జగిత్యాల ప్రతినిధి, మే,30 :**
తెలంగాణ గురుకుల పాఠశాలల్లో ఖాళీగా ఉన్న గెస్ట్ టీచర్లు, లెక్షరర్లు పోస్టులకై దరఖాస్తు చేసుకోవాలని ఆయా పాఠశాలల ప్రిన్సిపల్స్ కోరారు. గురువారం విడుదల చేసిన ప్రకటనలో మల్యాల, పెద్దపూర్ క్యాంప్ లోని తెలంగాణ గురుకుల పాఠశాలల్లో, కళాశాలల్లో సంస్కృతం (2), గణితం(2), భౌతిక శాస్త్రం(2), రసాయన శాస్త్రం (2), వృక్ష శాస్త్రం (2), జంతు శాస్త్రం (2) లను భోధించుటకు సంబంధిత సబ్జెక్టులలో పి.జి, బియాడి కలిగి ఉన్న అభ్యర్థుల నుంచి దరఖాస్తులు కోరడమైనదని ప్రిన్సిపాల్స్ పేర్కొన్నారు. అలాగే గురుకుల పాఠశాలలో భోధించుటకు టిజిటి లో సంస్కృతం (1), హిందీ (1), ఆంగ్లం (1), గణితం (2), పిజిటి గణితం (1), బయోసైన్స్ (2), సోషల్ (2), పిజిటి సోషల్ (1), పిఈటి (1) పోస్టులు ఖాళీగా ఉన్నాయని పేర్కొన్నారు. ఇంగ్లీషులో బోధించే ప్రావీణ్యత కలిగిన వారు అనుభవం కలిగిన వారిని డెమో ద్వారా ఎంపిక చేయబడతారని పేర్కొన్నారు. ఆసక్తి కలిగిన అభ్యర్థులు ఈ నెల 6 లోగా ప్రిన్సిపాల్, తెలంగాణ గురుకుల పాఠశాల, కళాశాల తాటిపెల్లి, మల్యాల మండలం, జగిత్యాల జిల్లా కు దరఖాస్తు చేసుకోవాలని కోరారు. టిజిటి పోస్టులకు దరఖాస్తు చేసుకునే అభ్యర్థుల కు టెట్ తప్పనిసరిగా ఉండాలని దరఖాస్తులను principal. aprs.thatipally @gmail.com ప్రిన్సిపల్ చెప్పారు.

# బడిబాట కార్యక్రమంలో భాగస్వాము లై విజయవంతం చేయాలి





**తెలంగాణ కెరటం 30 మే కామారెడ్డి ప్రతినిధి**
ప్రస్తుత విద్యా సంవత్సరంలో బడిఈడు పిల్లలను పాఠశాలలో చేర్పించుటకు జూన్ 3 నుండి 11 వరకు ప్రతిష్టాత్మకంగా నిర్వహించనున్న బడిబాట కార్యక్రమంలో అందరు భాగస్వాములై విజయవంతం చేయవలసినదిగా జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ అన్నారు. గురువారం కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్ లో ఏర్పాటు చేసిన సమావేశంలో జూన్ 3 నుండి 11 వరకు చేపట్టనున్న బడిబాట, అనంతరం జూన్ 12 నుండి 19 వరకు రోజువారీ చేపట్టనున్న కార్యక్రమాలపై ప్రభుత్వం ఇచ్చిన మార్గదర్శకలను అధికారులకు వివరించి సమర్థవంతంగా అమలుచేయుటకు దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ జూన్ 3 నుండి 11 వరకు చేపడుతున్న బడిబాట కార్యక్రమాలలో ఉపాధ్యాయులు, అంగన్వాడీ టీచర్లు, తహసీల్దార్లు, ఎంపిపిలు, ఎంపిఓలు, హాస్టల్ వెల్ఫేర్ అధికారులతో పాటు ప్రజా ప్రతినిధులను, స్వయం సహాయక సంఘాలు, విలేజి ఆర్గనైజేషన్లు, పూర్వ విద్యార్థులు, తల్లిదండ్రులను భాగస్వాములను చేస్తూ తమ పరిధిలోని గ్రామాలలో చదువుకు దూరంగా ఉంటున్న బడిఈడు పిల్లలను గుర్తించి దగ్గరలోని అంగన్వాడీలు, పాఠశాలలో చేర్పించాలన్నారు. ప్రధానంగా ప్రైవేట్ పాఠశాలలు, ప్రభుత్వ పాఠాశాలలో ఉన్న వ్యత్యాసం, ఖర్చు చెప్పి ప్రభుత్వ పాఠశాలలే ఉత్తమమని తల్లిదండ్రులలో వారిలో నమ్మకం కలిగించాలన్నారు. ప్రైవేట్ పాఠశాలలు దీటుగా ప్రభుత్వ బడులలో మౌలిక వసతులు కల్పిస్తూ డ్యూయల్ డెస్క్ లు, డిజిటల్ తరగతులు నిర్వహిస్తున్నారని, పాఠశాలలు మనకు అందుబాటు దోరంలో ఉంటాయని, అక్కడ ఉన్నత చదువులు చదివి శిక్షణ పొందిన ఉపాధ్యాయులు ఉంటారని, ఉచిత పాఠ్య పుస్తకాలు, నోటు బుక్ లు, దుస్తులు ఇస్తారని, నాణ్యమైన భోజనం పెడతారని, ఒక్క పైసా ఫీజు కూడా చెల్లించవలసిన అవసరం లేదని, పూర్తిగా ఉచిత విద్య లభిస్తుందని, ప్రభుత్వ బడులలో చదువుకున్న వారే ఉన్నత స్థానాలలో ఉన్నారన్న విషయం తల్లిదండ్రులకు చెప్పాలన్నారు. ఇక ప్రైవేట్ పాఠశాలలో ఇంటర్, డిగ్రీ చేసిన ఉపాధ్యాయులు ఉంటారని, దూరంగా ఉండే పాఠశాలకు స్కూల్ బస్సులో వెళ్లాలని, పుస్తకాలు,దుస్తులు అన్ని కొనవలసి ఉంటుందని, నెల నెలా ఫీజు చెల్లించవలసి ఉంటుందని అయినా పిల్లల భవిష్యత్తు గ్యారంటీ ఉంటుందన్న నమ్మకం లేదని, అవే డబ్బులను ఫిక్సెడ్ డిపాజిట్ చేస్తే పిల్లల ఉన్నత చదువులకు వస్తాయని వివరించాలన్నారు జూన్ 3 న బడిబాట కార్యక్రమంపై విలేజి ఆర్గనైజేషన్లతో సమావేశాలు ఏర్పాటు చేసి పిల్లల నమోదుకు చర్యలు తీసుకోవాలన్నార. 4న ఇంటింటికి తిరిగి బడిఈడు పిల్లలను గుర్తించాలన్నారు. 5 నుండి 10 వరకు అంగన్వాడీ కేంద్రాలకు సందర్శించి తలిదండ్రులలో చదువుపట్ల అవగాహన కలిగించి పిల్లలను బడికి పంపేలా కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. 11 న గ్రామ సభ ఏర్పాటు చేసి 3 నుండి 10 వరకు చేపట్టిన కార్యక్రమాలను చర్చించాలన్నారు. 12 న పండుగ వాతావరణంలో పాఠశాలు పున:ప్రారంబించి నూతన విద్యార్థులకు స్వాగతం పలకాలన్నారు. 13 న తొలిమెట్టు, 14 న సామూహిక అక్షరాబ్యాసం, 15 న గర్ల్ చైల్డ్ ఎడ్యుకేషన్, 18 న డిజిటల్ తరగతులపై అవగాహన, 19 న ఆటలపోటీలు నిర్వహించాలన్నారు. చక్కటి కార్యాచరణతో పక్కాగా ప్రణాళిక రూపొందించి అధికారులందరూ సమన్వయంతో బడిబాట కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కలెక్టర్ కోరారు. ఈ సమావేశంలో డీఈఓ రాజు, లింగం, పంచాయత్ రాజ్, ఇతర జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# తెలంగాణ రాష్ట్ర ఐటీ భారీ పరిశ్రమల మరియు శాసనసభ వ్యవహారాల మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు గారి జన్మదిన సందర్భంగా రక్తదానం



**హుజురాబాద్ నియోజకవర్గం తెలంగాణ కెరటం మే 30 పతినిధి జమ్మికుంట పట్టణం**ఈరోజు జమ్మికుంట పట్టణంలో తెలంగాణ ఐటి & భారీ పరిశ్రమలు మరియు శాసనసభ వ్యవహారాల మంత్రి వర్యులు మాన్యశ్రీ దుద్దిళ్ళ శ్రీధర్ బాబు గారి జన్మదిన వేడుకలను పురస్కరించుకొని యూత్ కాంగ్రెస్ హుజురాబాద్ నియోజకవర్గం ఉపాధ్యక్షులు సజ్జాద్ మొహమ్మద్ మరియు మొహమ్మద్ పర్వీజ్ (వెలిచాల పబ్బి), ఆధ్వర్యంలో స్థానిక స్పందన బ్లడ్ బ్యాంక్ లో 18 మంది దుద్దిళ్ళ శ్రీధర్ బాబు గారి అభిమానులు రక్తదానం చేయగా కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా జమ్మికుంట మున్సిపల్ కౌన్సిలర్లు దిడి రాము , రావి కంటి రాజు, గూడెపు సారంగపాణి, రక్తదాన శిబిరాన్ని ప్రారంభించారు. జమ్మికుంట కొండూరు కాంప్లెక్స్ లోని అనస్ బేకరీ వద్ద ముఖ్య అతిథులుగా దేశిని కోటి, బొంగోని వీరన్న , మహమ్మద్ రంజాన్, యాట్ల అశోక్, ఎండి సలీం, ముద్దమల్ల రవి, యూత్ కాంగ్రెస్ హుజురాబాద్ నియోజకవర్గ ఉపాధ్యక్షులు తేలకుంట్ల ప్రశాంత్ ( సన్నీ ) ముఖ్య అతిథులుగా పాల్గొని కేక్ కట్ స్వీట్లు పంపిణీ చేయడం జరిగింది. కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ ఉమ్మడి కరీంనగర్ నుండి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్లో ఉన్నత విద్యాశాఖ మంత్రిగా మరియు పౌరసరఫరాల శాఖ మంత్రిగా అనేక సంస్కరణలు తీసుకువచ్చి తనదైన శైలిలో మన బియ్యం పథకాన్ని 9 రకాల వస్తువులతో నాడు కాంగ్రెస్ గవర్నమెంట్ లో అందజేసిన మహానేత మాన్యశ్రీ దుద్దిల శ్రీధర్ బాబు గారు జన్మదిన వేడుకలు జమ్మికుంట పట్టణంలో ఘనంగా నిర్వహించుకోవడం చాలా సంతోషకరమని తెలియజేస్తూ ఈ కార్యక్రమంలో పాల్గొన్న కల్లపల్లి వినోద్, పార్లపల్లి నాగరాజు, మారుతి రెడ్డి, గడ్డం దీక్షిత్, దొడ్డి సదానందం, మొలుగూరి రమేష్, మైస సురేష్, పాతకాల అనిల్ , అజయ్ గౌడ్, రాజు, వాసాల సుధీర్, కుమార్ , అజయ్, సంజయ్ సాహు, సల్లు బాబా, సోలమన్ రాజ్, అనిల్ , సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

# దాన్యం కొనుగోలు కేంద్రాలను గురువారం జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ చంద్రమోహన్





**తెలంగాణ కెరటం కామారెడ్డి జిల్లా ప్రతినిధి మే 30:**
బిబిపేట మండలం రామ్ రెడ్డి పల్లి, కోనాపూర్ దాన్యం కొనుగోలు కేంద్రాలను గురువారం జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ చంద్రమోహన్ సందర్శించారు. శుక్రవారం సాయంత్రం లోగా ధాన్యం కొనుగోలు కేంద్రాలలో నిలువ ఉంచిన ధాన్యం పూర్తిగా కొనుగోలు చేయాలని కేంద్రాల ఇన్చార్జిలను ఆదేశించారు. బిబిపేటలోని శ్రీనివాస ఆగ్రో రైస్ మిల్లును జిల్లా ఇంచార్జ్ పౌరసరఫరాల మేనేజర్ నిత్యానందం సందర్శించారు. 7 లారీలు మిల్లు పాయింట్ వద్ద నిలిచి ఉన్నందున ధాన్యం అన్లోడింగ్ వేగవంతం చేయాలని సూచించారు. 53,790 మంది రైతుల నుంచి 3.10 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేసినట్లు జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ చంద్రమోహన్ తెలిపారు. వీటికి సంబంధించి రూ.683 కోట్ల విలువైన ధాన్యం కొనుగోలు చేసినట్లు చెప్పారు. ఇప్పటివరకు రైతుల ఖాతాల్లో రూ.632 కోట్లు జమ చేసినట్లు వెల్లడించారు. 327 ధాన్యం కొనుగోలు కేంద్రాలలో ధాన్యం సేకరణ పూర్తయిందని తెలిపారు. 23 కేంద్రాలలో ధాన్యం సేకరణ ప్రక్రియ త్వరలో పూర్తి చేస్తామని చెప్పారు.

## బ్యాంక్ అఫ్ బరోడా జోనల్ మేనజర్ కు వినతి పత్రం

### - అందజేసిన ఎమ్మెల్యే కడియం శ్రీహరి



**తెలంగాణ కెరటం స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ ప్రతినిధి మే 30**
బ్యాంక్ అఫ్ బరోడా జోనల్ మేనేజర్ రితీష్ కుమార్ ని కలిసి మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి వినతి పత్రం అందజేశారు. జఫర్గడ్ మండలంలోని బ్యాంక్ అఫ్ బరోడా బ్యాంక్ ను స్టేషన్ ఘనపూర్ కు మార్చారాని తిరిగి బ్యాంక్ బరోడా బ్యాంక్ ను జఫర్గడ్ మండలానికే మార్చాలని స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి బ్యాంక్ అఫ్ బరోడా జోనల్ మేనేజర్ రితీష్ కుమార్ ని కలిసి కోరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఆర్బీఐ అనుమతులు కూడా బ్యాంక్ ఆఫ్ బరోడా జఫర్గడ్ గ్రామం నుండి పని చెయాలని ఉన్నాయని తెలిపారు. బ్రాంచ్ ఏర్పాటుకు కావాల్సిన మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు.

## అయోధ్య శ్రీరాముని దర్శించుకున్న డీకే అరుణమ్మ



**తెలంగాణ కెరటం వికారాబాద్ జిల్లా ప్రతినిధి 30**
వారణాసిలో ప్రధాని నరేంద్ర మోడీ గారికి మద్దతుగా డీకే అరుణమ్మ ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా గురువారం నాడు అయోధ్యలోని రామాలయని దర్శనం చేసుకున్నారు అరుణమ్మ వెంట పార్లమెంట్ ముఖ్య నాయకులు పాల్గొన్నారు...

## వృద్దులకు పండ్లు పంపిణీ చేసిన మాజీ ఉపసర్పంచ్ సతీష్




**తెలంగాణ కెరటం, మే 30, మందమర్రి**
సతీష్ అన్న యువసేన ఆధ్వర్యంలో చిర్రాకుంటా మాజీ ఉప సర్పంచ్ సతీష్ అన్న జన్మదిన సందర్భంగా మంచిర్యాల ఆనంద నిలయంలో ఉన్న వృద్ధులకు గురువారం 25 కీలలో రైస్, పండ్లు, జ్యూసు లు పంపిణీ చేయడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో సిద్ధం జనార్దన్, ఆకుల అంజి, బచ్చలి ప్రవీణ్ కుమార్, బొలిశెట్టి మనోజ్, సున్నం శివ, సల్లూరి సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్‌తోనే తెలంగాణ అభివృద్ధి

### - వారంటీలేని గ్యారెంటీల పేరుతో ప్రజలను మోసం చేస్తున్న కాంగ్రెస్
### - కొమురవెల్లి ఆలయ మాజీ డైరెక్టర్ ఉట్కూరి అమర్నాథ్

**తెలంగాణ కెరటం చేర్యాల ప్రతినిధి మే 30:.**
బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలోనే జనగామ నియోజకవర్గం శరవేగంగా అభివృద్ధి జరిగిందని బీఆర్ఎస్ పార్టీ నాయకులు,కొమురవెల్లి మల్లికార్జున స్వామి ఆలయ మాజీ డైరెక్టర్,చేర్యాల న్యాయవాది ఉట్కూరి అమర్నాథ్ అన్నారు. ఈ సందర్భంగా ఉట్కూరి అమర్నాథ్ మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన 9 ఏళ్ల కాలంలో జనగామ నియోజకవర్గం ఎంతో అభివృద్ధి జరిగిందన్నారు.



అధికారంలోకి వచ్చిన ఐదు నెలల్లోనే కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్ర ప్రజలకు సినిమా చూపిస్తోందని, అసెంబ్లీ ఎన్నికల సమయంలో అబద్ధపు హామీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ మరోమారు మోసం చేసేందుకు సిద్ధమవుతుందనే విషయాన్ని ప్రజలు గ్రహించాలని పేర్కొన్నారు. పంట నష్టపోయిన రైతులను కేసీఆర్ పరామర్శిస్తే.. సీఎం రేవంత్‌రెడ్డి కుటుంబ సభ్యులతో ఐపీఎల్ మ్యాచ్ చూసి ఎంజాయ్ చేశారని విమర్శించారు. సీఎం రేవంత్‌రెడ్డికి బీజేపీ అభ్యర్థుల గెలుపుపై ఉన్న శ్రద్ధ సొంత పార్టీ అభ్యర్థులపై లేదన్నారు. వారంటీలేని గ్యారెంటీల పేరుతో కాంగ్రెస్ ప్రజలను మోసం చేస్తుందని అమర్నాథ్ ఆరోపించారు.

# కామారెడ్డి మండలంలో పచ్చిరొట్ట పంట అయినా జీలుగ విత్తనాలు పంపిణీ చేయడం జరిగింది




**తెలంగాణ కెరటం కామారెడ్డి జిల్లా ప్రతినిధి మే,30:** మండలంలో గల నాలుగు రైతు వేదికలు అనగా చిన్నమల్లారెడ్డి ఇస్రోజివాడి శాబ్దిపూర్ మరియు క్యాసంపల్లి రైతు వేదికలలో వ్యవసాయ విస్తరణ అధికారులు రైతులకు పర్మిట్స్ అందజేయడం జరిగింది. రైతులు ఎటువంటి ఇబ్బందులు పడకుండా ప్రతి గ్రామ పరిధిలో ప్రతి రైతుకు విత్తనాలు అందే విధంగా చూసామని కామారెడ్డి డివిజన్ సహాయ వ్యవసాయ సంచాలకులు (ఏ డి ఏ ) కె.అపర్ణ పేర్కొన్నారు. మండలంలో గల రెండు ( గర్గుల్ మరియు చిన్న మల్లారెడ్డి) ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల ద్వారా జీలుగ విత్తనాలు రైతులకు అందజేశామని తెలిపారు. కార్యక్రమంలో రైతులకు ప్రతి క్లస్టర్లు పచ్చిరొట్ట పంటల ఉపయోగం మరియు సాగులో పాటించాల్సిన మేళకువల గురించి రైతులకు క్లుప్తంగా వ్యవసాయ విస్తరణ అధికారులు వివరించడం జరిగింది. కార్యక్రమంలో ఏడిఏ కామారెడ్డి మాట్లాడుతూ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం చిన్న మల్లారెడ్డి పరిధిలో 434 బ్యాగులు వచ్చాయి. ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం గర్గుల్ పరిధిలో 400బ్యాగులు వచ్చాయి.అనగా మొత్తం 834 బ్యాగుల వచ్చాయి. దీనిలో 438 రైతులకు 572 బ్యా గులు జీలుగు విత్తనం పంపిణీ చేయడం జరిగిందని తెలిపారు, ఈ యొక్క విత్తనాల పంపిణీ రైతులకు ప్రశాంత వాతావరణంలో జరిగిందని ఏ రైతు కూడా ఇబ్బందికి గురి కాలేదని తెలియజేయడం అయినది. కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి ఎస్ శ్రీనివాసరావు,, చిన్నవల్లారెడ్డి క్లస్టర్ ఏఈఓ అశోక్ రెడ్డి, ఇస్రోజివాడి క్లస్టర్ ఏఈఓ రాణి, శాబ్దిపూర్ క్లస్టర్ ఏఈఓ బాలకిషన్, క్యాసం పల్లి ( కామారెడ్డి)క్లస్టర్ ఏ ఈ ఓ తేజస్విని, ఆయా గ్రామ రైతులు పాల్గొన్నారు.

# ప్రమాదాలు జరుగుతున్న ఏరియాలో -స్పీడ్ బ్రేకర్లు, రంబుల్ స్ట్రిప్స్ , స్టడ్స్ , బ్లింకర్ లైట్లు, కల్వర్టుల వద్ద, అండర్ పాస్ ల వద్ద రేడియం స్టిక్కర్లు, టి ఎండ్ గల రోడ్ ప్రాంతాలలో సైన్ బోర్డులు, హైమాక్స్ లైట్లు ఏర్పాటుకు చర్యలు తీసుకోవలసిందిగా జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్



**తెలంగాణ కెరటం కామారెడ్డి జిల్లా ప్రతినిధి మే 30:** జిల్లాలో జాతీయ,రాష్ట్ర, గ్రామీణ రహదారులతో పాటు మునిసిపల్ ప్రాంతాలలో ఎక్కువగా ప్రమాదాలు జరుగుతున్నట్లు గుర్తించిన ప్రాంతాలలో వేగనిరోదానికి స్పీడ్ బ్రేకర్లు, రంబుల్ స్ట్రిప్స్ , స్టడ్స్ , బ్లింకర్ లైట్లు, కల్వర్టుల వద్ద, అండర్ పాస్ ల వద్ద రేడియం స్టిక్కర్లు, టి ఎండ్ గల రోడ్ ప్రాంతాలలో సైన్ బోర్డులు, హైమాక్స్ లైట్లు ఏర్పాటుకు చర్యలు తీసుకోవలసిందిగా జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ అధికారులకు సూచించారు. గురువారం కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్ లో ఏర్పాటు చేసిన రోడ్డు భద్రత కమిటీ సమావేశంలో ఎస్పీ సింధు శర్మ, ట్రైనీ ఏఎస్పీ కాజల్ లతో కలిసి సమీక్షించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ 50 శాతం మానవ తప్పిదాల వల్ల ప్రమాదాలు జరుగుతున్నా వ్యవస్థను నిందిస్తున్నారని, ప్రతి ఒక్కరు రోడ్డు భద్రతా పాటించి ప్రమాదాలు తగ్గేలా చూడాలన్నారు. ప్రధానంగా జంక్షన్లు, యు టర్న్ లు,పాదాచారులు రోడ్డు దాటేటప్పుడు, వేగంగా వెళ్లడం, రాంగ్ సైడ్ లో డ్రైవ్ చేయడం, చిన్న, పెద్ద రోడ్లు కలిసే ప్రాంతాలు, వెలుతురు సరిగా లేని ప్రాంతాలలో ప్రమాదాలు ఎక్కువగా జరుగుతున్నట్లు గుర్తించామని అన్నారు. ఇట్టి ప్రమాదాల నివారణకు గాను రోడ్డు భద్రతా మార్గదర్శకాలకనుగుణంగా జాతీయ రహదారుల ప్రాధికార సంస్థ, రాష్ట్ర రహదారుల ఇంజనీరింగ్ అధికారులు, మునిసిపాల అధికారులు, గ్రామా ప్రత్యేకాధికారులు పోలీసులు పటిష్ట చర్యలు తీసుకోవాలన్నారు.రోడ్డు ప్యాచ్ వర్క్ లు ఎప్పటికప్పుడు చేపట్టాలని, రోడ్డు వెంట ముళ్ళ పొదలు, చెట్ల పొదలు తొలగిస్తూ మలుపుల వద్ద సూచిక బోర్డులు, బాణం గుర్తులు ఏర్పాటు చేయాలన్నారు. వన్యప్రాణులకు హాని కలగకుండా పొలిసు, అటవీ అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. ప్రమాదం జరిగిన గంట సమయం గోల్డెన్ పీరియడ్ అని, తక్షణ వైద్య సహాయం అందేలా చూడాలని, వెంటిలేటర్ తో అంబులెన్స్ సిద్ధంగా ఉండాలని, ఆసుపత్రిలో అత్యవసరమైన వైద్య పరికరాలు సిద్ధంగా ఉండాలని వైద్యాధికారులకు సూచించారు. అంబులెన్సు వచ్చే వరకు క్షతగాత్రునికి తగు ప్రథమ చికిత్స అందేలా పోలీస్ పెట్రోలింగ్ సిబ్బంది శిక్షణ పొంది ఉండాలన్నారు. ప్రమాద బాధితులను కాపాడే నిమిత్తం అవసరమైన వస్తువుల కొనుగోలుకు, రక్తదానానికి దాతలు ముందుకు రావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జాతీయ ప్రాధికార సంస్థ అధికారులు సి.ఎస్.రావు, భరత్, ఆర్ అండ్ బి ఈ ఈ రవి శంకర్, డిఎమ్ అండ్ హెచ్ ఓ చంద్రశేఖర్, ఆర్.టి.ఏ. శ్రీనివాస్ రెడ్డి, జిఎంఆర్ హైవేస్ లక్ష్మణ్ రావు, వెంకట రమణ, ఎంహెచ్ పీఎల్ అధికారులు ప్రభాకర్ రెడ్డి, ఖాజామొయినుద్దీన్ తదితరులు పాల్గొన్నారు..

# జూన్ 3 నుండి 11 వరకు ప్రతిష్టాత్మకంగా నిర్వహించనున్న బడిబాట కార్యక్రమం



**తెలంగాణ కెరటం కామారెడ్డి జిల్లా ప్రతినిధి మే 30:** ప్రస్తుత విద్యా సంవత్సరంలో బడిఈడు పిల్లలను పాఠశాలలో చేర్పించుటకు జూన్ 3 నుండి 11 వరకు ప్రతిష్టాత్మకంగా నిర్వహించనున్న బడిబాట కార్యక్రమంలో అందరు భాగస్వాములై విజయవంతం చేయవలసినదిగా జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ అన్నారు. గురువారం కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్ లో ఏర్పాటు చేసిన సమావేశంలో జూన్ 3 నుండి 11 వరకు చేపట్టనున్న బడిబాట, అనంతరం జూన్ 12 నుండి 19 వరకు రోజువారీ చేపట్టనున్న కార్యక్రమాలపై ప్రభుత్వం ఇచ్చిన మార్గదర్శకలను అధికారులకు వివరించి సమర్ధవంతంగా అమలుచేయుటకు దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ జూన్ 3 నుండి 11 వరకు చేపడుతున్న బడిబాట కార్యక్రమాలలో ఉపాధ్యాయులు, అంగన్వాడీ టీచర్లు, తహసీల్దార్లు, ఎంపిపిలు, ఎంపిఓలు, హాస్టల్ వెల్ఫేర్ అధికారులతో పాటు ప్రజా ప్రతినిధులను, స్వయం సహాయక సంఘాలు, విలేజి ఆర్గనైజేషన్లు, పూర్వ విద్యార్థులు, తల్లిదండ్రులను భాగస్వాములను చేస్తూ తమ పరిధిలోని గ్రామాలలో చదువుకు దూరంగా ఉంటున్న బడిఈడు పిల్లలను గుర్తించి దగ్గరలోని అంగన్వాడీలు, పాఠశాలలో చేర్పించాలన్నారు. ప్రధానంగా ప్రైవేట్ పాఠశాలలు, ప్రభుత్వ పాఠాశాలలో ఉన్న వ్యత్యాసం, ఖర్చు చెప్పి ప్రభుత్వ పాఠశాలలే ఉత్తమమని తల్లిదండ్రులలో వారిలో నమ్మకం కలిగించాలన్నారు. ప్రైవేట్ పాఠశాలలు దీటుగా ప్రభుత్వ బడులలో మౌలిక వసతులు కల్పిస్తూ డ్యూయల్ డెస్క్ లు, డిజిటల్ తరగతులు నిర్వహిస్తున్నారని, పాఠశాలలు మనకు అందుబాటు దోరంలో ఉంటాయని, అక్కడ ఉన్నత చదువులు చదివి శిక్షణ పొందిన ఉపాధ్యాయులు ఉంటారని, ఉచిత పాఠ్య పుస్తకాలు, నోటు బుక్ లు, దుస్తులు ఇస్తారని, నాణ్యమైన భోజనం పెడతారని, ఒక్క పైసా ఫీజు కూడా చెల్లించవలసిన అవసరం లేదని, పూర్తిగా ఉచిత విద్య లభిస్తుందని, ప్రభుత్వ బడులలో చదువుకున్న వారే ఉన్నత స్థానాలలో ఉన్నారన్న విషయం తల్లిదండ్రులకు చెప్పాలన్నారు. ఇక ప్రైవేట్ పాఠశాలలో ఇంటర్, డిగ్రీ చేసిన ఉపాధ్యాయులు ఉంటారని, దూరంగా ఉండే పాఠశాలకు స్కూల్ బస్సులో వెళ్లాలని, పుస్తకాలు,దుస్తులు అన్ని కొనవలసి ఉంటుందని, నెల నెలా ఫీజు చెల్లించవలసి ఉంటుందని అయినా పిల్లల భవిష్యత్తు గ్యారంటీ ఉంటుందన్న నమ్మకం లేదని, అవే డబ్బులను ఫిక్సడ్ డిపాజిట్ చేస్తే పిల్లల ఉన్నత చదువులకు వస్తాయని వివరించాలన్నారు. కార్యక్రమంపై విలేజి ఆర్గనైజేషన్లతో సమావేశాలు ఏర్పాటు చేసి పిల్లల నమోదుకు చర్యలు తీసుకోవాలన్నారు. 4న ఇంటింటికి తిరిగి బడిఈడు పిల్లలను గుర్తించాలన్నారు. 5 నుండి 10 వరకు అంగన్వాడీ కేంద్రాలకు సందర్శించి తలిదండ్రులలో చదువుపట్ల అవగాహన కలిగించి పిల్లలను బడికి పంపేలా కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. 11 న గ్రామ సభ ఏర్పాటు చేసి 3 నుండి 10 వరకు చేపట్టిన కార్యక్రమాలను చర్చించాలన్నారు. 12 న పండుగ వాతావరణంలో పాఠశాలు పున :ప్రాంరంబించి నూతన విద్యార్థులకు స్వాగతం పలకాలన్నారు. 13 న తొలిమెట్టు, 14 న సామూహిక అక్షరాబ్యాసం, 15 న గర్ల్ చైల్డ్ ఎడ్యుకేషన్, 18 న డిజిటల్ తరగతులపై అవగాహన, 19 న ఆటలపోటీలు నిర్వహించాలన్నారు. చక్కటి కార్యాచరణతో పక్కాగా ప్రణాళిక రూపొందించి అధికారులందరూ సమన్వయంతో బడిబాట కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కలెక్టర్ కోరారు. ఈ సమావేశంలో డీఈఓ రాజు, లింగం, పంచాయత్ రాజ్, ఇతర జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# ఘనంగా పంచముఖి ఆంజనేయ స్వామి శోభయాత్ర



**తెలంగాణ కెరటం, మే 30, మందమర్రి** మందమరి పట్టణంలోని పంచముఖి ఆంజనేయస్వామి శోభాయాత్రను ఆలయ అర్చకులు కృష్ణ చైతన్య ఆచార్యుల ఆధ్వర్యంలో హనుమాన్ దీక్ష స్వీకరించిన భక్తులు వారి కుటుంబాల మధ్య గురువారం కోలాహలంగా జరిగిందని పేర్కొన్నారు.ఈ సందర్భంగా ఆచార్యులు మాట్లాడుతూ హనుమంతుడు శ్రీరాముని యొక్క గొప్ప భక్తుడు శక్తి, పరాక్రమం ధైర్యానికి స్వరూపుడనారు.హనుమంతుడు మన రోజువారీ నవాళ్లను ఎదుర్కొనేందుకు జీవితంలోని అడ్డంకులు ఇబ్బందులు,శత్రువులు ఇతర ప్రతికూల కారకాలను సమానమైన మానసిక శక్తి ధైర్యంతో ఎదుర్కోవాలనే కోరికను ఈ శోభాయాత్ర చేయడం వలన మనలో ప్రేరేపిస్తాడని తెలిపారు.ఒకటవ తేదీన జరగబోవు హనుమాన్ జయంతి పురస్కరించుకొని ఈ శోభాయాత్ర నిర్వహించడం జరుగుతుందని అన్నారు.ఆలయంలో ప్రత్యేక పూజలు ముగించుకొని ఈ శోభాయాత్రను పాల చెట్టు ప్రాంతం నుండి ప్రారంభించి మార్కెట్ ప్రాంతంలో అన్ని వీధులు తిరుగుతూ యాత్ర నిర్వహించాగా భారీ సంఖ్యలో భక్తులు పాల్గొని జై శ్రీరామ్ జై హనుమాన్ నామస్మరణతో మార్మోగించారానారు.హనుమాన్? శోభాయాత్రలో యువతతో పాటు చిన్నపిల్లలు సైతం ఉత్సాహంగా పాల్గొని కనుల పండువగా చేశారు.కాషాయ జెండాలు చేతబూని విజయయాత్రను భక్తులు విజయవంతం చేశారన్నారు.ఈ కార్యక్రమంలో కమిటీ పెద్దలు, ప్రజలు, యువకులు,మహిళలు తదితరులు పాల్గొన్నారు.






**తెలంగాణ కెరటం వికారాబాద్ జిల్లా పరిగి ప్రతినిధి 30** దోమ మండల్ లో అయినా పూర్ గ్రామంలో ఈ స్పెషల్ ఆఫీసర్ల పాలన అనేది స్టార్ట్ అయినప్పటి నుండి మా గ్రామానికి డిప్యూటీ తాసిల్దార్ నరసింహులు స్పెషలాఫీసర్ గా రావడం జరిగింది. ఆ సారు చార్జి తీసుకున్న తర్వాత విధి నిర్వహణలో భాగంగా డిప్యూటీ తాసిల్దారు గారు వేరే మండలానికి ట్రాన్ఫర్ కావడం జరిగింది ఆ తర్వాత వచ్చిన స్పెషల్ ఆఫీసర్ ఎవరు అసలు గ్రామానికి ఎన్నిసార్లు వచ్చినారు గ్రామంలో ఉన్న సమస్యలను పట్టించుకున్నారా అసలు అయినాపూర్ గ్రామానికి స్పెషల్ ఆఫీసర్ అనే వ్యక్తిని నియమించినారా లేదా అనే విధంగా గ్రామంలో సమస్యలు వెల్లువెత్తుతున్నాయి ముఖ్యంగా మంచినీటి సమస్య కరెంటు సమస్య ప్రభుత్వ భూముల ఆక్రమణ ఈ విధంగా చెప్పుకుంటూ పోతే అనేక రకాల సమస్యలు రావడం జరుగుతుంది. ఇలాంటి సమస్యలు వచ్చినప్పుడు గ్రామ ప్రజలు ఎవరికి చెప్పుకోవాలి గ్రామానికి ఉన్న పంచాయతీ కార్యదర్శి మమా అనే రీతిలో ఎప్పుడో అతనికి తీరిక ఉన్నప్పుడు వచ్చి వెళుతుంటాడు ఏది ఎప్పుడు అడిగినా స్పెషలాఫీసర్ గారు రాలేరు అతను వచ్చినప్పుడు చేస్తాము అని అంటాడు నిధులు వచ్చినప్పుడు తన అనుచరులతో అత్యవసరంగా ఏర్పాటు చేసే పనులను వదిలిపెట్టి ఎక్కడ మిగులుతాయి అని చూసుకొని వీధి దీపాలు అమర్చడం జరిగింది ఇలాంటి పనులకు మాత్రం ముందు ఉండడం జరుగుతుంది. కావున గ్రామంలో అనేక సమస్యలు తీష్ట వేసినట్లు ఉన్నాయి ఏ చిన్న పనికి అయినా ఇప్పుడు ఉన్న ప్రభుత్వంలో ప్రజా పాలనలో భాగంగా ప్రజలకు ప్రాబ్లమ్స్ ఎదురైనప్పుడు అధికారులతో పనులను సత్వరవే క్లియర్ చేయించుకోవడానికి కాంగ్రెస్ హయాంలో ప్రజా పాలన అనేది ఏర్పాటు చేయడం జరిగింది. అయినప్పటికీని మా గ్రామంలో ఇలాంటి సమస్యలు వచ్చినా అని కూడా ఎమ్మార్వో దృష్టికి మండలా ఆఫీసర్ దృష్టిలకు తీసుకుని వెళ్లినప్పటికీని ఎక్కడ కూడా ఎవరు కూడా పట్టించుకోవడం లేదు ఏది అడిగినా మా గ్రామానికి సంబంధించి ఏ రకమైన పనులను అడిగిన పట్టించుకోకుండా ఎక్కడ వేసిన గొంగడి అక్కడే అన్నట్లుగా ప్రజాపాలన స్టార్ట్ అయినప్పటికీ కూడా పంచాయతీ కార్యదర్శి గారు ఇంకా పాత ప్రభుత్వంలోని పనిచేస్తున్నట్లుగా వ్యవహరిస్తూ ఎక్కడ కూడా కనిపించకుండా వ్యవహరించడం జరుగుతుంది. ఇప్పటివరకు కూడా ఉపాధి హామీ పనులలో కొత్తగా జాబ్ కార్డులు కావాలని అడిగినప్పటికిని ఎవరు పట్టించుకోవడం లేదు కావున దయచేసి ఇప్పటికైనా పట్టించుకోని సమస్యలను పరిష్కరించగలరని మనవి గత రెండు నెలలుగా కిందికేరిలో మైసమ్మ గుడి దగ్గర బోర్ వేసిన తర్వాత అట్టిపక్కను మూయకుండా అదే విధంగా పెట్టి నడి గ్రామంలో ఎవరైనా పిల్లలు వచ్చి పడిపోయినప్పటికీ కూడా అడిగే దిక్కు లేకుండా ఉన్నది ఆ స్థలంలో గల యువకులందరూ గత రెండు రోజులుగా ఎన్నిసార్లు అడిగినప్పటికీని ఎవరు పట్టించుకోవడం లేదు కావున దయచేసి జిల్లా పంచాయతీ అధికారి మా గ్రామాన్ని సందర్శించి మా సమస్యలను తీర్చాలని కోరుకుంటున్నాను నేను మీ గార్లపల్లి మల్లన్న బహుజన ఉద్యమకారుడు...

# జూన్ 9 న నిర్వహిస్తున్న గ్రూప్-1 పరీక్ష పగడ్బందీగా నిర్వహించాలి - జిల్లా కలెక్టర్ జీతేష్ వి పాటిల్



**తెలంగాణ కెరటం కామారెడ్డి జిల్లా ప్రతినిధి మే 30:** ప్రిలిమినరీ పరీక్షను తెలంగాణ రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమీషన్ ఆదేశాలననుసరిస్తూ పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ అధికారులను ఆదేశించారు. గురువారం కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్ లో గ్రూప్-1 ప్రిలిమనరీ పరీక్ష నిర్వహణ ఏర్పాట్లపై ఎస్పీ సింధు శర్మ, ట్రైనీ ఎఎస్పీ కాజల్ సింగ్ లతో కలిసి అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భగా వారు మాట్లాడుతూ జిల్లాలో 4,797 మంది అభ్యర్థులు 12 కేంద్రాలలో పరీక్షలు రాయనున్నారని అన్నారు. పరీక్షలు సాఫీగా నిర్వహించుటకు నియమించిన చీఫ్ సూపెరింటెండెంట్లు, డిపార్ట్మెంట్ అధికారులు, రూట్ అధికారులు ముందుగా ఆయా కేంద్రాలను సందర్శించి మౌలిక వసతులు కల్పించాలని, ప్రవాహారి గోడ లేని కేంద్రాలలో తగు బందోబస్తు ఉండేలా చూడాలన్నారు. కేంద్రం పరిసర ప్రాంతాలను శుభ్రం చేయాలని, నిరంతరాయంగా విద్యుత్ సరఫరా ఉండేలా చూడాలని, మంచినీరు, ఫస్ట్ ఎయిడ్ చికిత్సకు ఏఎంఎం లను ఏర్పాటు చేయాలని, సమయానుకూలంగా ఆర్టీసీ బస్సులు నడపాలని అన్నారు. 144 సెక్షన్ అమలు చేస్తూ జిరాక్స్ కేంద్రాలు మూసివేయించాలన్నారు. ని, బయోమెట్రిక్ పద్ధతిన నిర్వహిస్తున్న ఇట్టి పరీక్ష ఉదయం 10. 30 నుండి మధ్యాన్నం 1 గంట వరకు ఆబ్జెక్టివ్ ప్రశ్నలతో ఓఎంఆర్ పద్దతిలో జరుగుతుందన్నారు. ఐడెంటిఫికేషన్ అధికారులు ఉదయం 9 గంటల నుండి అభ్యర్థులను చెక్ చేస్తూ పరీక్ష కేంద్రాలకు 10 గంటల వరకు అనుమతించాలని, ఆ తరువాత ఎవరిని అనుమతించవద్దని, అవసరమైన బయోమెట్రిక్ డేవిస్ లను ఏర్పాటు చేసుకొని ప్రతి ఒక్కరి నుండి బయోమెట్రిక్ తీసుకున్న తరువాత ఎవరిని బయటకు పంపారాదన్నారు. అభ్యర్థుల సౌకర్యార్థం సమయాన్ని తెలియజేసేలా ప్రతి అరగంటకు బెల్ మోగించాలన్నారు. పరీక్ష ముగిసే వరకు అభ్యర్థులను బయటకు పంపరాదని స్పష్టం చేశారు. అభ్యర్థులు చెప్పులు మాత్రమే ధరించాలని, షూస్ , ఎలక్ట్రానిక్ గాడ్జెస్ అనుమతి లేదని స్పష్టం చేశారు. రీజినల్ కో ఆర్డినేటర్లు, చీఫ్ సూపెరింటెండెంట్లు, డిపార్ట్మెంటల్ అధికారులు, తదితరులు అందరు సమన్వయంతో పనిచేయాలని, ఇందుకోసం జూన్ 7 న శిక్షణ ఇవ్వనున్నామన్నారు. ఈ సమావేశంలో ఆర్డీఓ రంగనాథ రావు, డీఈఓ రాజు, లింగం, ఆర్.టి.ఏ శ్రీనివాస్ రెడ్డి, ఆర్టీసీ డిపో మేనేజర్ ఇందిర, విద్యుత్, మునిసిపల్ తదితర శాఖల అధికారులు, కలెక్టరేట్ సూపరింటెండెంట్ జ్యోతి పాల్గొన్నారు.

# కొడంగల్ లోనీఓం ట్రేడ్ ఫర్టిలైజర్ షాప్ యజమాన్యంపై క్రిమినల్ కేసు నమోదు చేయాలని డిమాండ్






**తెలంగాణ కెరటం వికారాబాద్ జిల్లా క్రైమ్ ప్రతినిధి (మే30)** కొడంగల్ మండలం లోని ఓం ట్రేడింగ్ ఫర్టిలైజర్ షాప్ లో (ఎక్స్పైర్) ఎక్స్పైరీ డేట్ అయినా కంది విత్తనాలు 10 కిలో ప్యాకెట్లు శంకర్ అనే రైతు కి అమ్మడం జరిగింది.అనంతరం ఆ రైతు గ్రహించి 100 డయల్ చేసి పోలీసు వారికి కంప్లేట్ చేయడం జరిగింది వెంటనే షాప్ యజమాన్యం రైతుని బెదిరించి ఆ పది ప్యాకెట్లను తిరిగి వారు తీసుకొని భయపెట్టి పంపించేశారు. అనంతరం రైతు పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయడం జరిగింది. కొడంగల్ పట్టణంలో నకిలీ విత్తనాలు అమ్మడం రైతులకు మోసం చేస్తున్న ఓం ట్రేడ్ కంపెనీ యజమాన్యంపై క్రిమినల్ కేసు బుక్ చేయాలని ఎస్సై కి బంజారా గిరిజన విద్యార్థి సమైక్య నాయకులు శ్రావణ్ నాయక్ సంతోష్ రాథోడ్ పర్ష పవర్ సంజీవ్ నాయక్ తదితరులు ఫిర్యాదు చేయడం జరిగింది.

# కార్మికుల శ్రేయస్సు దృష్ట్యా భవన, ఇతర నిర్మాణ వ్యయంలో ఒక శాతం సెస్ కార్మిక శాఖకు చెల్లించవల సినదిగా జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్



**తెలంగాణ కెరటం కామారెడ్డి జిల్లా ప్రతినిధి మే 30:** అధికారులకు సూచించారు. గురువారం కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్ లో భవన , ఇతర నిర్మాణ కార్మికుల చట్టం అమలుపై ఏర్పాటు చేసిన జిల్లా స్థాయి అధికారుల సమన్వయ సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ ఈ చట్టం ప్రకారం ప్రభుత్వ ఏజెన్సీ ల ద్వారా నిర్మించే భవన, ఇతర నిర్మాణ వ్యయంలో ఒక శాతం సెస్ వసూలు చేసి కార్మిక శాఖకు చెల్లించవలసి ఉంటుందన్నారు. కాంట్రాక్ట్ లేబర్ ఆక్ట్ అండ్అం తరాష్ట్ర కార్మిక చట్టం ప్రకారం పనులు నిర్ణయించే అధికారులు ప్రిన్సిపాల్ ఎంప్లాయర్ గా వ్యవహరిస్తారని, వారు తప్పనిసరిగా కార్మిక శాఖలో పేరు నమోదు చేసుకొని రిజిస్ట్రేషన్ సర్టిఫికెట్ పొందాలని అన్నారు. జిల్లాలో మునిసిపల్ కమీషనర్లు, పంచాయతి రాజ్ శాఖ అధికారులు ప్రైవేట్ భవన, ఇతర నిర్మాణాలకు అనుమతులు ఇచ్చునప్పుడు నిర్మాణ ఖర్చులో తప్పనిసరిగా ఒక శాతం సెస్ వసూలు చేసి కార్మిక శాఖకు డిపాజిట్ చేయాలని కలెక్టర్ చెప్పారు. ఇట్టి సెస్ డబ్బులు కార్మిక సంక్షేమం కోసం ఉపయోగపడుతుందన్నారు. కాగా భవన , ఇతర నిర్మాణ రంగాలలో పనిచేస్తున్న కార్మికులు కార్మిక శాఖ నుండి గుర్తింపు కార్డు తీసుకుంటేనే ఇది వర్తిస్తుందన్నారు. ఈ సమావేశంలో సహాయా కార్మిక కమీషనర్ కోటేశ్వర్లు, పరిశ్రమల శాఖ సహాయ సంచాలకులు రఘునాథ్ రావు, సిపిఓ రాజారామ్, ఆర్ అండ్ బి ఈ ఈ రవిశంకర్, ఇతర ఇంజనీరింగ్ అధికారులు, మున్సిపల్ కమీషనర్లు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ అధిష్టానం మదిలో ఏముంది

భట్టిని పలు రాష్ట్రాలకు ఎన్నికల ఇంచార్జీ గా నియమించడానికి కారణాలు ఏమిటి?ఆయన పనితనం మీద రాహుల్ కి ఉన్న నమ్మకం ఏమిటి?పదేళ్లు తెలంగాణ ప్రతిపక్షంలో కాంగ్రెస్ నీ అధికారంలోకి రావడానికి కారణాలు ఏమిటి?అనేక గ్రూపులు ఉన్న తెలంగాణ కాంగ్రెస్ గెలుపు వ్యూహాలు రచించింది ఎవరు?అధిష్టానం నడిపిన బాటలో తెలంగాణ కాంగ్రెస్ ను చక్కదిద్ధింది భట్టి నేనా?పూర్తి వివరాలు త్వరలో......ఏఇన్వెస్టిగేటివ్ జర్నలిస్ట్ హైద్రాబాద్, తెలంగాణ

# ఉపాధి హామీ తవ్వకాల్లో లభ్యమైన పురాతన వెండి నాణాలు, ఉంగరాలు





**తెలంగాణ కెరటం మద్దూరు ప్రతినిధి మే(30) సిద్దిపేట జిల్లా:** మద్దూరు మండలం నర్సాయపల్లి గ్రామంలో ఉపాధి హామీ కూలీలు పనిచేస్తుండగా తవ్వకాల్లో గుండ్రటి ఆకారంలో ఉన్న రాతి డబ్బా లాంటిది బుధవారం బయటపడింది.దానిలో పురాతన వెండి నాణాలు,ఉంగరాలు బయటపడ్డాయి.దీంతో ఉపాధి ఆమె కూలీలు పోలీసులకు సమాచారం అందించడంతో చేర్యాల సిఐ ఎల్ శ్రీను,మద్దూరు తహసీల్దార్ అనంతరెడ్డి,ఎంపీడిఓ రామ్మోహన్ ఘటనాస్థలానికి చేరుకోని కూలీలకు దొరికిన నాణాలను పరిశీలించారు.మొత్తం 20 వెండి నాణాలు,2 వెండి ఉంగరాలు ఉన్నాయని తెలిపారు.ఇవి నిజాం కాలం నాటి నాణెములుగా భావిస్తున్నట్లు తెలిపారు.ఈ నాణాలు,ఉంగరాలను పంచనామా నిర్వహించి పురావస్తు శాఖకు పంపించనున్నట్లు అధికారులు తెలిపారు.

# ప్రధాని పదవి పరువు తీసేలా విష విద్వేష ప్రసంగాలు : మన్మోహన్ సింగ్

న్యూఢిల్లీ: ప్రధాని మోడీ ప్రధాని పదవి పరువు తీశారని, బహిరంగ ప్రసంగాల మర్యాదలను మట్టి కలిపారని మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ తీవ్రస్థాయిలో విమర్శించారు. ఓ ప్రధాని ఈ స్థాయిలో దిగజారి మాట్లాడటం, వ్యవహరించడం తన రాజకీయ జీవితంలో తాను ఎప్పుడూ చూడలేదని పేర్కొన్నారు. విపక్షాలపై విరుచుకుపడటం, ఓ వర్గాన్ని కించపరిచే విధంగా మతపరమైన విద్వేషకర ప్రసంగాలకు ఆయన దిగాడని విమర్శించారు. లోక్‌సభ ఎన్నికల ఏడవ , చివరి విడత పోలింగ్ నేపథ్యంలో ఈ కాంగ్రెస్ సీనియర్‌నేత పంజాబ్ ఓటర్లకు తమ సందేశం వెలువరించారు. తన స్థిరమౌన వైఖరికి భిన్నంగా ఈసారి ఆయన ప్రధాని మోడీపై తీవ్రస్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రధాని పదవికి ఓ స్థాయి ఉంటుంది. ప్రజలలో మాట్లాడేటప్పుడు సంయమనం పాటించాల్సి ఉంటుంది, అయితే ఎన్నికల సభలలో ఆయన విద్వేషకర ప్రసంగాలకు తెరతీశారు. చివరకు విద్వేష ప్రసంగాలే ఆనవాయితీగా పెట్టుకున్నారని విమర్శించారు. ప్రధాని మాట్లాడే తీరు ఇదేనా అని ప్రశ్నించారు. ఈ ఎన్నికల ప్రచార తంతును తాను నిశితంగా పరిశీలిస్తూ వస్తున్నానని ,వేదికల పై నుంచి నేతలు ఏ విధంగా మాట్లాడుతున్నారనేది గమనిస్తున్నానని , ఈ దశలో విద్వేషకర మాటలే ప్రధాని ప్రసంగాల సారాంశం అయిందన్నారు. విద్వేషకర ప్రసంగాలు స్థాయి మీరి చివరికి విషపూరితం, సంకుచితం, విభజన స్థాయికి దిగజారాయని తెలిపారు. అత్యున్నత పదవుల్లోని వారు ఎప్పుడైనా ఎక్కడైనా ఈ విదంగా ప్రజా వేదికల మీది నుంచే విభజన పాదులకు దిగుతారా? అని ప్రశ్నించారు. తానైతే తన రాజకీయ అనుభవంలో ఇటువంటి నేతను చూడలేదన్నారు. ఆయన కేవలం సమాజంలోని ఓ వర్గాన్ని లక్షంగా చేసుకుని మాట్లాడటం, లేదా విపక్షాలను తిట్టిపోయడం తన పనిగా పెట్టుకున్నాడని తనకు విదితం అయిందన్నారు. ప్రధాని అయి ఉండి, బహిరంగ సభల స్థాయిని మరీ ఈ విధంగా బజారు కీడుస్తారా? అని ప్రశ్నించారు. తాను తన జీవితంలో ఎప్పుడూ మనుష్యులను వేర్వేరు వారిగా వర్గాలుగా చూడలేదని, అంతా సమానం అనుకున్నానని, వ్యవహరించానని తెలిపారు. అయితే ప్రధాని మోడీ పనిగట్టుకుని తనపై కూడా దుష్ప్రచారానికి దిగారని, తప్పులు ప్రచారం చేశారని విమర్శించారు. తను చెప్పని మాటలను తాను చెప్పినట్లుగా ప్రచారం చేశారని, ఈ దేశ వనరులపై ముస్లింలకే తొలి హక్కు ఉందని తాను చెప్పినట్లు మోడీ ప్రచారం



సాగించడం చిల్లరతనం అయిందన్నారు. ఈ విధంగా వ్యవహరించడం బిజెపికే సొంతమైన నైజం అయిందని , వారి కాపీ రైట్ అని వ్యాఖ్యానించారు. కేంద్రంలోని మోడీ ప్రభుత్వం తప్పులతడకల పథకాలు తీసుకువచ్చింది. చివరికి దేశ భద్రత విషయంలోనే ఈ దుర్నీతి సాగిందని మండిపడ్డారు. దురుద్దేశపూరిత అగ్నివీర్ నియామకాల ప్రక్రియను సైన్యంలో తీసుకురావడం సబబేనా అని ప్రశ్నించారు. బిజెపికి దేశ భక్తి , ధైర్యసాహసాలు వారి సేవలు కేవలం తాత్కాలికం , కేవలం నాలుగేళ్లు నిలిచే సంగతి అయిందని , సైన్యంలో సేవలను ఈ విధంగా సంవత్సరాలుగా లెక్కకట్టడం సబబా? అని మాజీ ప్రధాని నిలదీశారు.బిజెపిది కుహనా జాతీయవాదం. బూటకపు వాదం అని మన్మోహన్ తన నిరసనను ప్రజలకు తమ బహిరంగ లేఖలో వెలువరించారు. దేశ ప్రజలు అన్ని విషయాలను నిశితంగా పరిశీలిస్తూనే ఉంటారు. వారిని తక్కువ అంచనా వేయడానికి వీల్లేదు. ఇందులో మోడీ అతీతుడేమీ కాడు. అమానుష రీతిలో వ్యవహరించే తీరు ఇప్పుడు పరాకాష్టకు చేరింది. ఈ దశలో దేశ ప్రజలు అంతా ఈ దేశానికి ఇటువంటి అరాచకవాదుల నుంచి రక్షించాల్సి ఉందని, మనను మనం మనతో పాటు ఈ దేశాన్ని కాపాడుకోవల్సి ఉందని పిలుపు నిచ్చారు.

# ఎన్ఎస్‌యుఐ జాతీయ కార్యదర్శి సంపత్‌రాజ్ హత్య



అమరావతి: ఆంధ్రప్రదేశ్‌లోని సత్యసాయి జిల్లాలో గురువారం ఎన్ఎస్‌యుఐ జాతీయ కార్యదర్శి, న్యాయవాది సంపత్‌రాజ్ మృతదేహం లభించింది. ధర్మవరం పట్టణంలోని ఒక చెరువులో సంతప్‌రాజ్ మృతదేహం లబించింది. మృతదేహాన్ని చూసిన స్థానికులు పోలీసులకు సమాచారం అందించారు. గుర్తుతెలియని వ్యక్తులు సంపత్‌రాజ్‌ను హత్యచేసి మృతదేహాన్ని చెరువులో పడేసి ఉంటారని పోలీసులు అనుమానిస్తున్నారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఆసుపత్రికి తరలించిన పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. ధర్మవరం మండలంలోని ఎర్రగుంటపల్లి గ్రామానికి చెందిన సంపత్‌రాజ్ గత 20 ఏళ్లుగా హిందూపురంలో నివసిస్తున్నారు. ఎన్ఎస్‌యుఐ జాతీయ కార్యదర్శిగా బాధ్యతలు నిర్వహిస్తున్న ఆయన కేరళలో పార్టీ ఇన్‌చార్జిగా కూడా వ్యవహరిస్తున్నారు.

# పత్తి విత్తనాల కోసం తొక్కిసలాటలు ..ధర్నాలు



హైదరాబాద్: తెల్లబంగారం పంటసాగుకు ముందే తళుకులీనుతోంది. అంతర్జాతీయ మార్కెట్‌లో పత్తిపంటకు గిరాకీ పెరిగింది. తెలంగాణ రాష్ట్రంలో పండించిన పత్తి ఇతర ప్రాంతాలతో పొలిస్తే నాణ్యతా పరకంగా ఎంతో మెరుగైనదిగా ఉండటంతో తెలంగాణ పత్తికి మరింత అధిక ధరపెట్టి కొనేందుకు వ్యాపారలు పోటీలు పడుతుంటారు. కాటన్ కార్పోరేషన్ ద్వారా కొనుగోల్లతో అవసరం లేకుండానే మార్కెట్‌లో తెలంగాణ పత్తి పంట హాట్‌కేకుల్లా అమ్ముడుపోతోంది.వ్యవసాయ మార్కెట్ ఇంటలిజెన్స్ కేంద్రం నివేదకలో కూడా క్వింటాలు పత్తి రూ.7200పైగా చేరకునే అవకాశాలు ఉన్నట్టు వెల్లడించింది.ఈ నేపథ్యంలో ఈ సారి రాష్ట్ర రైతాంగం పత్తిసాగుపై మొగ్గ చూపుతోంది . ఈ ఏడాది ఖరీఫ్ సీజన్ ప్రారంభానికి ముందుగానే గ్రామీణ ప్రాంతాల్లో రైతుల సందడి మొదలైంది. ఈ ఏడాది నైరుతి రుతు పవనాలు ముందస్తుగా వచ్చేస్తున్నాయన్న భారత వాతావరణ కేంద్రం అంచనాల నేపథ్యంలో ఈ సీజన్‌లో రాష్ట్రవ్యాప్తంగా కోటి 34 లక్షల ఎకరాల విస్తీర్ణం పైగా భూముల్లో వ్యవసాయ పంటలు చేయాలని ప్రభుత్వం ప్రణాళిక రూపొందించింది. ఈసారి అనూహ్యంగా 60.53 లక్షల ఎకరాల విస్తీర్ణంలో పత్తి పంట సాగవుతుందని అంచనా వేసింది. ఇందుకోసం కోటి 20లక్షల ప్యాకెట్ల పత్తి విత్తానాలు రైతులకు అందుబాటులో ఉంచేందకు చర్యలు చేపట్టింది. గత ఏడాడి 50.59లక్షల ఎకరాల విస్తీర్ణంలో పత్తిసాగును ప్రభుత్వం అంచనా వేసింది. విత్తనాల సీజన్ ముగిసే సరికి 44.77లక్షల ఎకరాల వద్దనే పత్తిసాగు విస్తీర్ణం ఆగిపోయింది. ఎంచుకున్న లక్షంలో 88.51శాతంలోనే పత్తిసాగు జరిగింది. పత్తి విత్తనాలు కూడా 90లక్షల ప్యాకెట్ల మేరకే విక్రయాలు జరిగాయి. గత ఏడాదితోపోలిస్తే ఈ సారి ఏకంగా 16లక్షల ఎకరాల్లో పత్తిసాగు అదనంగా జరిగే అవకాశాలను అంచనా వేసి ఆమేరకు విత్తనాలు కూడా గత ఏడాదికంటే సుమారు 30లక్షల ప్యాకెట్లను అధికంగా అందుబాటులోకి తెస్తోంది. ఈ క్రమంలో రైతులకు వ్యవసాయ శాఖ, ప్రొఫెసర్ జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయం, కృషి విజ్ఞాన కేంద్రాలు, ఏరువాక కేంద్రాల శాస్త్రవేత్తలు విస్తృత అవగాహన కల్పిస్తున్నారు. గత ఏడాది ఖరీఫ్ అనుభవాలు పరిశీలిస్తే సాధారణ సంప్రదాయ పద్ధతుల్లో సాగు చేస్తే సగటున ఎకరాకు 5 నుంచి 6 క్వింటాళ్ల దిగుబడి రాగా అదే హైడెన్సిటీ కాటన్ సాగు చేస్తే 12 క్వింటాళ్ల దిగుబడి లభించినట్లు నిరూపితమైంది. ఈ విధానంలో కాస్త పెట్టుబడి ఎక్కువైనా దిగుబడులు అధికంగా లభిస్తాయని నిపుణులు తెలిపారు.

**అధికసాంద్రతపై దృష్టి:**

రాష్ట్రంలో ఖరీఫ్ సీజన్‌పై ప్రత్యేక దృష్టి సారించిన సర్కారు అధిక సాంద్రత విధానంలో పత్తి సాగు ప్రోత్సహించేందుకు సిద్ధమైంది. పెట్టుబడి అధికమైనా మంచి దిగుబడులు వస్తే రైతులు లాభాలు ఆర్జించే అవకాశం ఉన్న దృష్ట్యా నేషనల్ ఫుడ్ సెక్యూరిటీ మిషన్ కింద కేంద్ర వ్యవసాయ మంత్రిత్వ శాఖ, జౌళి మంత్రిత్వ శాఖ హై డెన్సిటీ ప్లాంటింగ్ సిస్టం విధానం పేరిట ప్రత్యేక ప్రాజెక్టు అమలు చేస్తోంది. ఏపీ, తెలంగాణ, గుజరాత్, కర్ణాటక, మహారాష్ట్ర, తమిళనాడు రాష్ట్రాల్లో ఐసీఏఆర్ అధిక సాంద్రత పత్తి సాగుపై ప్రదర్శన క్షేత్రాల ద్వారా రైతుల్లో అవగాహన కల్పించింది. 2022, 2023లో తెలుగు రాష్ట్రాల్లో రైతులు సాగు చేసి మంచి ఫలితాలు సాధించిన నేపథ్యంలో ఈ ఏడాది వానా కాలంలో తెలంగాణలో హై డెన్సిటీ ప్లాంటింగ్ సిస్టంపై ఉమ్మడి నల్గొండ, మహబూబ్‌నగర్, రంగారెడ్డి జిల్లాల వ్యవసాయ శాఖ అధికారులు, ఏఈఓలు, రైతులకు శాస్త్రవేత్తలు అవగాహన కల్పిస్తున్నారు. వాతావరణ మార్పుల నేపథ్యంలో చీడపీడలు, తెగుళ్ల బెడద చాలా తక్కువగా ఉంటుందని నాణ్యమైన పత్తి దూది దిగుబడి లభిస్తుందని చెబుతున్నారు. మహారాష్ట్ర నాగపూర్ వార్ధాలోని ఐసీఏఆర్- సీఐసీఆర్ స్పెషల్ కాటన్ ప్రాజెక్టు కింద హయత్‌నగర్ కృషి విజ్ఞాన కేంద్రాన్ని ఎంపిక చేసింది. గాసిపియం అమెరికన్ పత్తి, ఆసియా పత్తి వంటి పలు రకాల పత్తి హైబ్రీడ్ వంగడాలను ఐసీసీఆర్ శాస్త్రవేత్తలు ఎన్నో ఏళ్ల కిందట విడుదల చేసి బహుళ ప్రాచుర్యంలోకి తీసుకొచ్చారు. కూలీల కొరత, రసం పీల్చే పురుగులైన తామర పురుగు, పచ్చ దోమ నుంచి అధిగమిండంతో పాటు ఆరోగ్యవంతమైన ఏకకాలంలో పత్తి పగిలే లక్షణం ఉండటం ప్రత్యేకతని శాస్త్రవేత్తలు చెబుతున్నారు.

**అదిలాబాద్‌లో విత్తనాలకోసం రైతుల ధర్నా!**

పత్తి సాగుకు గడువు సమీపిస్తుండటంతో రైతులు విత్తనాల సేకరణ వేటలో పడ్డారు. దక్షిణ తెలంగాణ ప్రాతంతో పత్తిసాగుకు పేరుగాంచిన ఉమ్మడి అదిలాబాద్ జిల్లాలో ఇప్పటికే రైతులు పత్తివిత్తనాల కోసం పడిగాపులు కాస్తున్నారు. మంగళవారం అదిలాబాద్ కేంద్రంలో విత్తనాలవెంపర్లాటలో గందరగోళం నెలకొంది. ఒక రకం విత్తనాలకోసం రైతులంతా ఒక షాపు ముందు ఎగబడటంతో తోపులాట జరిగింది. పోలీసులు జోక్య చేసుకుని రైతును క్రమపద్ధతిలో క్యూలైన్‌లో నిలబెట్టాల్సివచ్చింది. అయితే రైతులపై పోలీసులు లాఠీ చార్జి చేశారన్న వార్తలను జిలా ఎస్పీ గౌష్ ఆలం తోసిపుచ్చారు.ఎటువంటి లాఠీ చార్జి జరగలేదని స్పష్టం చేశారు. రెండురోజులు గడవకముందే తిరిగి గురువారం నాడు అదే సీన్ రీపీట్ అయింది. అదిలాబాద్ పంజాబ్ .చౌక్ వద్ద పత్తివిత్తనాల పంపిణీలో ప్రభుత్వ నిరక్షతను నిరసిస్తూ రైతులు ధర్నా నిర్వహించారు. దీంతో ఎక్కడి వాహనాలు అక్కడ నిలిచిపోయాయి.

**1.20లక్షలప్యాకెట్లు పంపిణీ:డిఏవో పుల్లయ్య!**

అదిలాబాద్ జిల్లావరకు 1.20లక్షల ప్యాకెట్ల పత్తివిత్తనాలు పంపిణీ చేసినట్టు జిల్లా వ్యవసాయాధికారి డి.పుల్లయ్య వెల్లడించారు. జిల్లాలో 4.20లక్షల ఎకరాల్లో పత్తి సాగు జరిగే అవకాశం ఉందన్నారు. ఇందుకోసం అన్ని కంపెనీల విత్తానాలు మొత్తం 10లక్షల ప్యాకెట్లు అవసరం ఉందని, 9లక్షల ప్యాకెట్లు ఇప్పటికే వచ్చాయని తెలిపారు. పత్తిలో 659 రకం విత్తనాలపట్ల రైతులు ఆసక్తి చూపటంతో వీటిని 50షాపుల్లో అందుబాటులో ఉంచామన్నారు. ఈ రకం విత్తనాలు 40వేల ప్యాకెట్లు సరఫరా చేయించామన్నారు. మొత్తం 1.35లక్షల ప్యాకెట్లు అవసరం కాగా ఆ విత్తన కంపెనీ 70వేల ప్యాకెట్ల విత్తనాలు సరఫరా చేస్తోందని తెలిపారు.

# మోడీ నోట 421 సార్లు మందిర్-మసీదు మాట

## మల్లికార్జున్ ఖర్గే విమర్శ



న్యూఢిల్లీ: కులం, మతం ప్రాతిపదికన ఓట్లు అడగరాదని ఎన్నికల కమిషన్ ఆదేశాలు జారీచేసినప్పటికీ ప్రధాని నరేంద్ర మోడీ తన లోక్‌సభ ఎన్నికల ప్రచారంలో మందిర్-మసీదు, విచ్ఛిన్నకర అంశాల గురించి 421 సార్లు మాట్లాడారని కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే గురువారం తెలిపారు. ఏడవ, చివరి దశ లోక్‌సభ ఎన్నికల ప్రచారం ముగింపు రోజున ఆయన ఇక్కడ విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ నరేంద్ర మోడీ గత 15 రోజుల తన ఎన్నికల ప్రచారంలో కాంగ్రెస్ పేరును 232 సార్లు, తన సొంత పేరును 758 సార్లు ప్రస్తావించారని, ఒక్కసారి కూడా నిరుద్యోగ సమస్య గురించి ప్రస్తావించలేదని చెప్పారు. స్పష్టమైన మెజారిటీతో ఇండియా కూటమి కేంద్రంలో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తుందని, దేశానిక సమీకృత, జాతీయవాద ప్రభుత్వాన్ని అందచేస్తుందని ఆయన ధీమా వ్యక్తం చేశారు. జూన్ 4న ప్రత్యామ్నాయ ప్రభుత్వం కోసం ప్రజలు తీర్పు ఇస్తారన్న నమ్మకం తనకు ఉందని ఆయన చెప్పారు. ఈ ప్రభుత్వానికి మరోసారి అవకాశం ఇస్తే దేశంలో ప్రజాస్వామ్యం అంతం అవుతుందన్న తమ అభిప్రాయానికి ప్రజలు కూడా ఆమోదించారని ఆయన తెలిపారు. రిచర్డ్ అటెన్‌బరో తీసిన చిత్రం తర్వాతే మహాత్మా గాంధీ పేరు ప్రపంచానికి తెలిసిందంటూ ప్రధాని మోడీ ఒక ఇంటర్వ్యూలో చేసిన వ్యాఖ్యలపై ఖర్గే మండిపడ్డారు. మహాత్ముని గురించి మోడీ చదివి ఉండకపోవచ్చునని, కాని ప్రపంచవ్యాప్తంగా గాంధీ గురించి అందరికీ తెలుసునని ఆయన చురకలు అంటించారు.

Edited, Printed Published & Owned by **KUKKLA RAJU**, Printed at: **VARNITHA PRINTING PRESS**, 6 49/99, BEEDI WORKS COLONY, ADLOOR, KAMAREDDY DISTRICT 503111. TELANGANA STATE, Published at 3 22/76, ANNARAM VILLAGE, RAMAREDDY MANDAL, KAMAREDDY DISTRICT 503144, TELANGANA STATE, **EDITOR: KUKKLA RAJU**. **RNI No. TELTEL/2022/82307** Cell : 9032191112 **Email;Telanganakeratamnewspaper@gmail.com https.// telanganakeratam.net**